ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం 122286

Telephone 4343



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

కోళ్లను తినే ఆవు

కాకా, ఫిబ్రవరి 28— మాంస భక్షణ చేసే గోవు వున్నదంటే నమ్ముతారా? కాని, ఇక్కడ అలాంటి గోవు ఒకటి వుంది. ఆకలి గొన్న ఈ గోవు తన యజమాని దొడ్డిలోని కోడి పిల్లలపై అమాంతంగా పడి ఏడింటిని స్వాహా చేసివేయడం ఆ యజమానికి ఆశ్చర్యం కలిగించింది. ఇప్పుడు ఈ గోవును ప్రదర్శనలో పెట్టగా, చాలామంది టిక్కెట్టుకొని, చిత్రంగా దాన్ని చూస్తున్నారు. ఇందువల్ల ఆవుకు కోడిపిల్లల మేత వేయడానికి యజమానికి అవసరమైన సొమ్ము లభిస్తున్నది.

సంపుటి 7 :: సంచిక 237 | విజయవాడ, మార్చి 1, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణంపై రాజధానిలో చర్చలు

క్యాబినెట్, స్టేట్, డిప్యూటీ మంత్రులు 25 మంది వరకు వుండవచ్చునట

శ్రీ కాకానికి పి. సి. సి. అధ్యక్ష పదవి అప్పగింత సముచితం కాగలదని భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 28.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకు ఇక ఒక్క రోజు మాత్రమే వ్యవధి వున్నందున పెక్కుమంది శాసన సభ్యులు రాజధానికి చేరుకొనడంతో నగరం కోలాహలంగా వుంది.

రాష్ట్ర మంత్రివర్గం ఏర్పాటుపై ఇక్కడ చర్చలు జరుగుతున్నవి.

పార్టీ నాయకత్వానికి తిరిగి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికావడం తథ్యమని, ఈసారి మంత్రివర్గంలో వివిధవర్గాలవారికి ప్రాతినిధ్యమివ్వవలసిన అవసరాల దృష్ట్యా మంత్రివర్గ సభ్యుల సంఖ్య 25 వరకు పెరగవచ్చునని ఇక్కడ భావిస్తున్నారు.

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీలో అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన 165 మంది సభ్యులు, 65 మంది శాసనమండలి సభ్యులు వున్నారు.

వారిలో అధిక సంఖ్యాకుల మద్దతు శ్రీ బ్రహ్మానందరెడ్డికి వున్నందున ఆయన తిరిగి పార్టీనాయకుడుగా ఎన్నిక కాగలరనడంలో సందేహంలేదు

అయితే లాంఛన ప్రాయంగానైనా నాయకత్వానికి పోటీ చేయాలా లేదా అన్న విషయాన్ని గురించి సదోధ్యవర్గం ఇంకా ఎట్టి నిర్ణయానికి రాలేదు

ఇప్పుడు నాయకుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక తథ్యమని తేలిపోయినందున ఇక కొత్త మంత్రుల నియామకం గురించే రాజకీయ వర్గాలలో చర్చలు జరుగుతున్నవి

ఈ విషయాన్ని గురించి శాసనసభ్యులు ఆలోచించవలసిన, మారి రెండవ లేదీన నాయకుని ఎన్నిక జరిగిన తర్వాతనే శాసనసభ్యులు ఆలోచించగలరని శ్రీబ్రహ్మానందరెడ్డి చెప్పినా, ఆయన శ్రీయుతులు వి. టి. రాజు, డాక్టర్ చెన్నారెడ్డి, తిమ్మారెడ్డి ప్రభృతులతో సహా తన సన్నిహితులతో మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి చర్చలు జరుపుతున్నారు.

ఇంతేకాక మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి చర్చించడానికై తాను మార్చి రెండవ తేదీన ఢిల్లీవెళ్ళబోనని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

దీనినిబట్టి కొత్త మంత్రివర్గం పూర్తిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇష్టప్రకారమే రూపొందగలదని భావించవచ్చు.

అయినా లెజిస్లేచర్ పార్టీలోని వివిధ వర్గాలవారిని ఆయన సంతృప్తి పరచవలసి వున్నది.

తెలంగాణాలో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో వున్న ప్రకారం 2:1 నిష్పత్తిలో మంత్రుల నియామకం విధానాన్ని లోగడ అచ్చితంగా పాటించడం జరగలేదని, ఈసారి ఒప్పందం దృష్ట్యా కాకపోయినా తెలంగాణా నుంచి హెచ్చు మంది కాంగ్రెసు వాదులు గెలుపొందినందున అయినా మంత్రివర్గంలో తెలంగాణాకు పక్కువ ప్రాతినిధ్య మివ్వాలని గట్టిగా కోరవచ్చును.

మంత్రి వర్గంలో మహబూబ్‌నగర్‌కు చెందిన శ్రీ అచ్యుతరెడ్డిని చేర్చుకొనాలని కొందరు విజ్ఞప్తి చేశారు.

కాగా శాసనమండలి నుంచికూడా మంత్రి వర్గంలోకి హెచ్చుమంది సభ్యులను తీసుకొనాలని కోరబడుతున్నది.

లెజిస్లేచర్‌పార్టీ సభ్యులలో శాసనమండలి కాంగ్రెసు సభ్యులు సుమారు నాలుగవవంతుపైగా వున్నందున మంత్రివర్గంలో కనీసం నలుగురినైనా శాసనమండలి నుంచి తీసుకొనాలని వాదించబడుతున్నది.

ఈ సందర్భంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, వుండవిల్లి సత్యనారాయణమూర్తి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శ్రీ పసల సూర్యచంద్రరావుల పేర్లు సూచించబడుతున్నవి.

అందువల్ల ఈసారి మంత్రివర్గంలో వివిధ వర్గాలకు ప్రాతినిధ్య మీయవలసి వున్నందున పత్రికల్లో వర్ణించబడుతున్నట్లు మొత్తం క్యాబినెట్ మంత్రులు, స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు కలిసి మొత్తం 25 మందివరకు వుండవచ్చునని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

తెలంగాణా నుంచి ఉపమంత్రి పదవులకు శ్రీమతి జువేదాబేగం (ఎం. ఎల్. సి), అదిలాబాద్‌కు చెందిన శ్రీ పి. నరసారెడ్డి, మెదక్‌కు చెందిన శ్రీ ఎం. బాగారెడ్డిగార్ల పేర్లు వినవస్తున్నవి.

తూర్పుగోదావరినుంచి శ్రీ ఎన్. నాగేశ్వరరావు పేరు వినవస్తున్నది.

మాజీమంత్రి శ్రీ అనగాని భగవంతరావు కూడా మంత్రి పదవికి తన వాదాన్ని వినిపించినట్లు తెలియవచ్చింది

ఈ విధంగా శాసనసభకు ఎన్నికైన సభ్యులనుంచి మంత్రులను ఎన్నికచేయడమే ముఖ్యమంత్రికి కొంత సమస్యకాగా ఎన్నికలలో పోటీచేయని కొందరు నాయకులకు మంత్రి పదవుల నివ్వాలని కూడా ఆయనకు విజ్ఞప్తులు అందుతున్నట్లు తెలుస్తున్నది.

కరూలు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. విజయభాస్కరరెడ్డిని మంత్రివర్గంలో చేర్చుకొనాలని ముఖ్యమంత్రి గట్టిగా భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

కాగా రెవెన్యూ బోర్డు మాజీ సభ్యుడు అల్లూర్ హుసేన్‌కు ఎన్నికలలో పోటీ చేయడానికి ముఖ్యమంత్రి కాంగ్రెసు టిక్కెట్టును సంపాదించి పెట్టలేకపోయారు.

హుసేన్ తన పదవీకాలం ముగియకముందే రిటైర్ అయినారు. ఆయనను బహుశా ఎగువసభకు నామినేట్ చేయవచ్చు.

పోతే శ్రీ కాకాని వెంకటరత్నం ఎన్నికలలో ఓడిపోవడం ముఖ్యమంత్రికి సమస్యగా పరిణమించింది.

కొత్తగా ఎన్నికైన పెక్కుమంది సభ్యులతో శ్రీ కాకాని యిక్కడకు వచ్చారు. ఆ సభ్యులంతా శ్రీ కాకానికి మంత్రిపదవి యివ్వాలని పట్టుపడుతున్నట్లు తెలియవచ్చింది.

అయితే ఎన్నికలలో శ్రీ కాకాని ఓడిపోయిన కారణంగా వెంటనే ఆయనకు మంత్రిపదవి యివ్వడం సాధ్యంకాకపోవచ్చు.

శ్రీ కాకానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షి పదవిని అప్పగించడం సముచితం కాగలదని రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు.



భారత పౌరుని తీర్పు

లోకంతీరు

"ఇహలెండి : ఎంతలో అయిపోతాయి అయిదేళ్ళు : "

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం అత్యవసర సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 28—ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశం మార్చి మూడవ తేదీ ఉదయం తొమ్మిదన్నర గంటలకు గాంధీ భవన్‌లో జరుగుతుంది.

గుజరాత్ అసెంబ్లీ రద్దు

కొత్త మంత్రివర్గ నిర్మాణానికి గవర్నర్ తొలి చర్య

అహ్మదాబాద్ ఫిబ్రవరి 28—గుజరాత్‌లో మారిన మంత్రివర్గ నిర్మాణానికి తొలి చర్యగా గవర్నర్ నేడు అసెంబ్లీని రద్దు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ తన మంత్రి వర్గం రాజీనామాను నేటి సాయంత్రం గవర్నర్‌కు సమర్పిస్తారు. దేశాయ్ మంత్రి వర్గం 16 మాసాలుగా అధికారంలో వుంటున్నది.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి కొత్త శాసనసభలో పూర్తి మెజారిటీ లభించింది. పార్టీ సభ్యులు రేపు సమావేశమై తమ నాయకుని ఎన్నుకొంటారు.

శ్రీ హితేంద్ర దేశాయ్ తిరిగి పార్టీ నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగలరని భావిస్తున్నారు.



ప్రభుత్వాల ఏర్పాటుకు అన్య రాష్ట్రాలలో కృషి

ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు జనకాంగ్రెసు,స్వతంత్రపార్టీనాయకులకుఆహ్వానం

కేరళలో ఫ్రంట్ నాయకత్వాన 13 మంది సభ్యులతో మంత్రివర్గం ఏర్పడగలదట

బీహార్ గవర్నర్‌తో ఎస్. ఎస్. పి నాయకుల చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28—

వివిధ రాష్ట్రాలలో కొత్త మంత్రి వర్గాల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నవి.

పాట్నాలో ఎస్. ఎస్ పి. నాయకులు నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌ను కలుసుకొని బీహార్‌లో కొత్త మంత్రివర్గం ఏర్పాటును గురించి చర్చించారు.

కేరళ రాష్ట్రంలో మార్చి ఆరవ తేదీన అధికారాన్ని స్వీకరించే ఏడు పక్షాల యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలో 13 మంది మంత్రులుంటారని తెలుస్తున్నది.

ఒరిస్సా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్ ఎన్ సింగ్ దేవ్‌ను, జనకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రతిభా మోహన్ ప్రధానను మంత్రివర్గ నిర్మాణాంశాలను గురించి సంప్రతించడానికి ఒరిస్సా గవర్నర్ డాక్టర్ ఖరోస్లా ఆహ్వానించారు

ఈ ఇద్దరు నాయకులు నేటి మధ్యాహ్నం గవర్నర్‌ను కలిశారు.

వీరు ఇరువురు ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరుస్తామని గవర్నర్‌కు పంపిన లేఖను పురస్కరించుకొని ఈ ఆహ్వానం వచ్చింది.

ఒరిస్సా అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ నాయకుడుగా శ్రీ సింగ్‌దేవ్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆయన ఒరిస్సాలో ఏర్పడనున్న మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారు

బీహార్ గవర్నర్‌తో ఎస్ ఎస్. పి. నాయకుల చర్చలు

పాట్నా, ఫిబ్రవరి 28 — బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీయుతులు కర్పూరీ ఠాకూర్, భోలా ప్రసాద్ సింగ్, దండదేవ వర్మ నేడు గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌ను కలుసుకొని రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి తమ పార్టీ సంసిద్ధతను తెలియజేశారు.

గత రాత్రి బీహార్‌లోని వామపక్ష పక్ష సంఘటనలోని ఆరు పక్షాల నాయకులు జరిపిన చర్చలు ఫలితంగా ఈ నాయకులు నేడు రాష్ట్ర గవర్నరును కలుసుకొన్నారు.

ఈ ఐక్యసంఘటనలో ఎస్.ఎస్ పి, కైట్, లెఫ్ కమ్యూనిస్టులు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, సోషలిస్టు యూనిటీ సెంటర్, జార్ఖండ్ పార్టీ నుంచి విడిపోయిన ఒకవర్గం వున్నవి.

కొత్త శాసనసభలో కాంగ్రెసు పార్టీ తర్వాత సంయుక్త సోషలిస్టు పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చినవి

రాజభవన్ నుంచి తిరిగివచ్చిన తర్వాత శ్రీ చంద్రదేవ్‌వర్మ పత్రికలవారితో మాట్లాడుతూ గవర్నర్ తమ సంభాషణలు సంతృప్తికరంగా ముగిసినవని అన్నారు.

ప్రభుత్వానికి నాయకత్వం వహించే నాయకుని ఎన్నిక ఇంకా జరగవలసివున్నప్పటికీ ఇతర ప్రతిపక్షాల నుంచి రాగల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితిలో తమపార్టీ గలదని ఎస్.ఎస్.పి వర్గాల వారు తెలియజేశారు.

మూడవ తేదీన ఎస్ ఎస్. పి నాయకుని ఎన్నిక

బీహార్ అసెంబ్లీలో సంయుక్త సోషలిస్టు పార్టీ తమ నాయకుని మార్చి మూడవ తేదీన ఎన్నుకొంటుంది.

సంయుక్త సోషలిస్టుపార్టీ రాష్ట్రీయ కమిటీ పార్లమెంటరీ కమిటీల సంయుక్త సమావేశంలో ఈ విషయం నిర్ణయం గైకొన్నారు.

బీహార్ అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

బీహార్ అసెంబ్లీలో వివిధ పార్టీల బలాబలాలు ఇవి: మొత్తం స్థానాలు 318, కాంగ్రెసు 128, ఎస్. ఎస్. పి. 67, జనసంఘం 26, కైట్ కమ్యూనిస్టు 25, జనక్రాంతిదళ్ 24, పి. ఎస్. పి. 13, స్వతంత్ర పార్టీ మూడు. రెండు కమ్యూనిస్టులు 3 రిపబ్లికన్ ఒకటి, జార్ఖండ్‌పార్టీ నుంచి చీలిపోయినవారితో సహా ఇండిపెండెంట్ 24.

సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశం

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ బోర్డు, జాతీయ కార్యవర్గ సమావేశాలు నూతన జనరల్ ఎన్నికలలో ఏడు రాష్ట్రాలలో పార్టీ జయాపజయాలను గురించి చర్చిస్తాయి.

కేరళ, బీహార్, తదితర రాష్ట్రాలలో పార్టీ నాన్-కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడడానికి ఎస్. ఎస్. పి. ఎలా తోడ్పడాలన్న విషయాన్ని గురించి కూడా వారు చర్చిస్తారు.

రాష్ట్రపతి ఎన్నిక సమస్య : డాక్టర్ లోహియా అభిప్రాయం

పాట్నా, ఫిబ్రవరి 28 — భారత రాష్ట్రపతినిరాకీయాలతో సంబంధంలేని వ్యక్తి ఎన్నుకొనాలన్న అభిప్రాయంతో తాను ఏకీభవించాలనని ఎస్. ఎస్. పి. నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా విలేకరులకు చెప్పారు.

కేరళలో కొత్త మంత్రివర్గం

త్రివేండ్రమ్, ఫిబ్రవరి 28— కేరళ శ్రీ నంబూద్రిపాద్ నాయకత్వం ఏర్పడే ఏడు పార్టీల యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలో ఎదుముగురు మహిళలు వుంటారని తెలుస్తున్నది.

కేరళ నూతన మంత్రివర్గంలో అతివాద కమ్యూనిస్టులకు నాలుగు స్థానాలు, మితవాద కమ్యూనిస్టులు, పి. ఎస్. పి. ముస్లిం లీగ్‌కు రెండేసి స్థానాలు ఆర్. ఎస్. పి, కర్షక లేబర్ పార్టీ, కేరళ సోషలిస్టు పార్టీకి ఒకటి చొప్పున ఉంటుంది.

(మిగిలిన 4 వ పేజీలో)

పస్తుత లోకసభ రద్దుకు నేడో, రేపో ఆర్డినెన్సు జారీ

మార్చి 20వ తేదీన కొత్త సభ సమావేశం కావాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

ప్రస్తుత లోకసభను రద్దుచేసి కొత్త లోకసభ సమావేశాన్ని వీలైనంత త్వరలో ఏర్పాటుచేయడానికి వీలుకల్పించే అసాధారణ శాసనాన్ని త్వరలోనే జారీచేయనున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కొత్త లోకసభ మార్చి 20 వ తేదీన సమావేశం కాగలదని తెలుస్తున్నది.

నేడిక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశం పై నిర్ణయాన్ని గైకొన్నట్లు తెలియవచ్చింది.

కేంద్ర మంత్రివర్గ సమావేశం గంటసేపు జరిగింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 28—

ఆంధ్రప్రదేశ్ మూడవ శాసనసభను రద్దుచేస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళై నేడు ఉత్తర్వుచేశారు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రాజీనామా

ముఖ్యమంత్రి తదితర సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళైను నేడు తమ మంత్రివర్గం రాజీనామాను అందచేశారు.

మంత్రిమండలి రాజీనామాను అంగీకరిస్తూ కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకు ఆపద్ధర్మంగా పనిచేయవలసిందిగా గవర్నర్ ముఖ్యమంత్రిని కోరారు.

ఇప్పుడవి 108 స్థానాలు కలిగిన లోకసభలో ఈ తతంగ కనీసం 12 స్థానాలకైన సంపాదించగలుగుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు

ఎన్నికల అనంతరం కాంగ్రెసు పార్టీ తనవర్గీంచవలసిన కార్యక్రమం మార్చి 10, 11, 12, తేదీలలో ఢిల్లీలో సమావేశమవుతుందని అందరు తెలిపారు

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు పి.ఎస్.పి. తోడ్పాటు

మిశ్రమ ప్రభుత్వాలలో చేరబోదని శ్రీ ప్రేమ్ భాసిన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—కాంగ్రెస్ ఓడిపోయిన రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాల నిర్మాణానికి తోడ్పడుతుంది కాని ప్రజాసోషలిస్టు పార్టీ మిశ్రమ ప్రభుత్వాలలో చేరబోదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

అధికసాధన సంపత్తి కలిగి వున్న కాంగ్రెస్ గుత్తాధికారం ధ్వంసమైనదని ఈ ఎన్నికల ఫలితం చేశాయని శ్రీ ప్రేమ్ భాసిన్ అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల నిర్మాణంలో పి ఎస్.పి ఎందుకు పాల్గొనదని ప్రశ్నించగా ఇదే సమావేశంలో పాల్గొన్న శ్రీ నాథ్‌పాయ్ (ఎస్.పి.)భిన్న కార్యక్రమాలు, విధానాలుగల పార్టీలు ఏర్పరచే మిశ్రమ ప్రభుత్వం యాభైంది కనీస కార్యక్రమం ప్రజాసమస్యలు తీర్చగలిగేంతగా ఉండకపోవచ్చని ఆందోళనతో ప్రజలను నిరుత్సాహపరిచినట్లవుతుందని వారిని హెచ్చరించినట్లే అవుతుందని అభిప్రాయపడినారు.

1962 లో ఎస్. ఎస్. పి. కి వివిధ రాష్ట్రాల శాసనసభలలో 65 స్థానాలున్నాయని తెలిపారు





1967 మార్చి 1 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ పంచమి
పంచమి : ఫ॥ 2-14 స్వాతి : సా॥ 5-48
వర్జ్యం : రా॥ 11-09 నుంచి 12-39 వరకు

• • •

1967 మార్చి 2 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
షష్ఠి : సా॥ 10-02 విశాఖ : సా॥ 4-27
వర్జ్యం : రా॥ 8-18 నుంచి 9-50 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఎన్నికల ఫలితాల సరళి-3

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పరాజయానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని నూ ఢిల్లీలో సోమవారంనాడు జరిగిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో శ్రీ కామరాజ్ శ్రీ పాటిల్, శ్రీ మొరార్జీలు వాదించగా, నాలి వాదనను శ్రీమతి ఇందిర, శ్రీ చావన్‌లు ఖండించినట్టు తెలుస్తున్నది. ప్రస్తుత పరాజయానికి బాధ్యతను ఈ విధంగా కేంద్ర ప్రభుత్వంపైనే వేయడాన్ని మా మట్టుకు మేము హర్షించలేము. కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు, వాటితోపాటు ప్రతి కాంగ్రెసు నాయకుడు, ప్రతి కాంగ్రెసువాది ఏదో ఒక మేరకు ఈ బాధ్యతను పంచుకొనవలసిన వారే!

ఆహార పరిస్థితి క్లిష్టం కావడం, ధరలు పెరిగిపోవడం, సామాన్య ప్రజల — విశేషించి, మధ్య తరగతి ప్రజల - జీవితాలు దుర్భరం కావడం - ఇవి కాంగ్రెసుపట్ల, దాని ప్రభుత్వాలపట్ల అసంతృప్తిని పెంచినట్టు కొందరు చెబుతున్న దానిలో కొంత నిజం లేకపోలేదు. కాని, కొత్తగా స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకున్న ఏ ఆసియన్ దేశంలో, ఏ ఆఫ్రికన్ దేశంలో ఈ విధమైన సమస్యలు లేవు? ఇంతకంటె క్లిష్టమైన సమస్యలు సయితం లేవు?

కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న ఒక దేశం, పరిపాలనలో శిథిలమైపోయిన తన జాతీయజీవనవ్యవసను పునర్నిర్మాణం చేసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు, నూతనసంఘ నిర్మాణానికై కృషి చేస్తున్నప్పుడు, పెక్కు కష్టాలకు, త్యాగాలకు సంసిద్ధపడక తప్పదన్న సంగతిని కానకపోవడానికి భారత ప్రజలు మూఢులు కారు అయితే ఆ కష్టాలను పౌరులందరు సమానంగా పంచుకోవాలి; ఆ త్యాగాలను పౌరులందరు సమానంగా చేయాలి ఇందుకు భిన్నంగా పదవులలో గలవారు, పలుకుబడి గలవారు, ప్రబలులైనవారు సర్వసౌఖ్యాలను అనుభవిస్తుడగా, తక్కినవారే కష్టాలు పడవలసివస్తే, వారే త్యాగాలను చేయవలసివస్తే దేశవ్యాప్తంగా అసంతృప్తి ప్రబలడం సహజం కాదా?

కాంగ్రెసు పరిపాలనలో కష్టాలను, త్యాగాలను పౌరులందరు సమానంగా పంచుకొనడం జరగలేదు కాంగ్రెసువారు - ముఖ్యంగా కాంగ్రెసు సంస్థలోనో, ప్రభుత్వాలలోనో తిష్ఠ వేసినవారు - తాము ఒక "సూపర్ క్లాస్"కు చెందిన వారివలె సంభావించుకున్నారు; అదే విధంగా సంచరించారు వరసగా మూడు జనరల్ ఎన్నికలలో తమకు ఘన విజయాలు లభించడం, శాసన సభలలో ప్రతిపక్షాలకు బలం నామమాత్రం కావడం వీరి "సూపర్ క్లాస్" మనస్తత్వానికి ప్రోది చేసింది ఈ మనస్తత్వమే ఈ నాటి కాంగ్రెసు పరాజయానికి ఒక ప్రధాన కారణం.

కాంగ్రెసుకు ఈ సారి మెజారిటీ వచ్చిన రాష్ట్రాలలో కాంగ్రెసు నాయకుల ప్రకటనల ధోరణులను చూడగా ఈ "సూపర్ క్లాస్" మనస్తత్వాన్ని తొలగించుకొనవలసిన అవసరం కలదని ఈ నాటికైనా వారు గుర్తించినట్టు తోచదు ప్రతిపక్షాలలోని - ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీలోని - బద్ధవిరోధాలే తమ విజయానికి తోడ్పడినా, స్వశక్తిపైనే తాము ద్విగిజయాన్ని చేసినామన్న ప్రగల్భాలకు వారు పోతున్నారు ఇకనైనా, ప్రజాహితంగా పరిపాలించాలంటే, సమర్థులైనవారిని, అంతకంటె ముఖ్యంగా, శీలవంతులైనవారిని మంత్రులుగా నియమించడం అత్యావసరమైనా, అట్టి ప్రయత్నం కానరాదు. వ్యక్తిగతమైన రాగ ద్వేషాల ప్రాతిపదికపైనే, వర్గదృష్టిపైనే తిరిగి మంత్రివర్గాల నిర్మాణం జరగగల సూచనలు కానవస్తున్నాయి "కాంగ్రెసు కేమి, మనకేమి ఇదే చిట్టచివరి అవకాశం, దీపం వుండగానే ఇలు చక్క బెట్టుకోవాలన్న సూత్రంప్రకారం వచ్చే అయిదేళ్ళలో పలనే మనం పడవలసిన జాగ్రత్తలు పడాలి" అని వారు ఆలోచిస్తున్నట్టుగా అనుమానించవలసి వస్తున్నది కూడా!

బ్రిటిష్ లిబరల్ పార్టీకి ఒకనాడు ఎంతో ప్రతిష్ఠ వుండేది: పెక్కు పర్యాయాలు అది తమ దేశాన్ని పరిపాలించింది గ్లాడ్‌స్టన్ దానికి ఒక మహానాయకుడు; యాస్క్విత్ మరొక ముఖ్య నాయకుడు; లాయడ్ జార్జి వేరొక ప్రముఖనాయకుడు అయినా, చివరి నాయకుని పుణ్యమా అని అది ప్రస్తుతం నామమాత్రంగా, జీవచ్ఛవంగా మిగిలింది ఈ నాటి కాంగ్రెసు నాయకుల పుణ్యమా అని కాంగ్రెసుకు కూడా ఈ గతి పడితే అందుకు మనం ఆశ్చర్యపడనక్కరలేదేమో?

కాంగ్రెసు దివ్యమైన చరిత్రగల సంస్థ శ్రీ దాదాభాయ్ నౌరోజీ, సర్ ఫిరోజ్ షా మెహతా, శ్రీ గోపాలకృష్ణ గోఖ్లే, లోకమాన్య తిలక్, పండిట్ మదనమోహన మాలవ్యా, లాలా లజపత్‌రాయ్, దేశబంధు చిత్తరంజన్ దాస్, పండిట్ మోతీలాల్ నెహ్రూ హకీం అజ్మల్‌ఖాన్, డాక్టర్ అన్సారీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, నేతాజీ సుభాష్‌చంద్ర బోస్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలను పోలిన మహామహుల సేవాభాగ్యాన్ని పొందిన సంస్థ భారతజాతిని జాగరితం చేసి, స్వాతంత్ర్యం దిశకు దాన్ని నడిపిన సంస్థ పెక్కు దేశాలలో పారతంత్ర్యంలో మగ్గుతున్న వారికి వెలుగు దారిని చూపిన సంస్థ అట్టి సంస్థలో ఇటీవల ప్రబలిన దుష్పరిణామాలను చూచిన మీదట 1948లో గాంధీజీ చెప్పిన సలహాను పాటించకపోవడం పెద్ద పొరపాటుగా పరిణమించినదేమో అని భావించవలసివస్తుంది. స్వరాజ్య సాధనతో కాంగ్రెసుసంస్థ తన చరిత్రాత్మక పాత్రను పూర్తి చేసుకున్నదని, అందువల్ల మరి దాన్ని రద్దుచేయాలని గాంధీజీ సలహా చెప్పారు తన హత్యకు ఒకటి, రెండు రోజుల ముందుగా అని జ్ఞాపకం. ఆయన కాంగ్రెసుకు చెప్పిన చివరి సలహా ఇదే! దీన్ని పాటించనందుకు పశ్చాత్తాపం పడవలసిన పరిస్థితి రాకుండా ప్రస్తుతపు కాంగ్రెసువాదులు వ్యవహరించగలరా? ఏమో, సందేహమే!

సమ్మె విరమణ

ఎలక్ట్రిసిటీ బోర్డుకు, దాని సిబ్బందికి ఏదో విధంగా రాజీ కుదరడం ముదావహం. దీని ఫలితంగా సిబ్బంది సుమారు నెల రోజులుగా సాగిస్తున్న సమ్మె విరమించబడడం, తిరిగి యథాప్రకారం పని ప్రారంభంకావడం జరిగింది

కార్మికులకు ఒక నెల జీతం అడ్వాన్సుగా ఇవ్వడానికి, ప్రభుత్వోద్యోగులకు, ఇతరులకు కరవుభత్యంలోగల తేడాను తొలగించే విషయమై సానుభూతితో ఆలోచించాలని సిఫారసు చేయడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షుడు హామీ ఇవ్వడంవల్ల వివాదం పరిష్కారమైందని తెలుస్తున్నది అధ్యక్షుని హామీని సిబ్బంది అంగీకరించడం వారి విజ్ఞతకు నిదర్శనంగా భావించాలి

అయితే, ఈ సందర్భంలో ఒకటి అనిపించక తప్పదు ఇప్పుడిచ్చిన హామీని ఎలక్ట్రిసిటీబోర్డు అధ్యక్షుడు ఇంతకు ముందే - సమ్మె ప్రారంభం కావడానికి ముందే, లేదా సమ్మె ప్రారంభమైన వెంటనే — ఎందుకివ్వలేకపోయారు? అప్పుడే ఇచ్చి వుంటే కార్మికులు అంగీకరించి సమ్మె ఆలోచన విరమించి వుండేవారు కారా? అనవసరంగా ఎందుకింత కాలయాపన జరిగింది?

సుమారు నెల రోజులుగా జరిగిన సమ్మెవల్ల రాష్ట్రానికి చాలా నష్టం వాటిల్లింది. పరిశ్రమలలో ఉత్పత్తికి విఘాతం జరిగింది. అంతకంటె ముఖ్యంగా విచారించవలసిది వ్యవసాయానికి వాటిల్లిన నష్టం. ఇది వ్యవసాయపు పనులు జరిగే తరుణం. పి సి సి అధ్యక్షులు వెల్లడించిన లెక్కల ప్రకారం 64 వేల బావుల క్రింద సాగయ్యే మూడులక్షల ఎకరాల భూమికి నష్టం కలిగింది ఇదికాక, 50 వేల ఎకరాల తోటలకు దెబ్బ తగిలింది లక్ష టన్నుల ఆహార ధాన్యాలు నష్టం కావచ్చునని ఆయన అంచనా

ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రానికి నష్టం వాటిల్లడానికి కారణం సమ్మెను అనవసరంగా కొనసాగనివ్వడమే కాదా? దాని మొగ్గలోనే తుంచివేసి వుంటే ఈ నష్టం వారింపబడేది కాదా?

ఆహారం కొరత, హిందీవాదుల మౌఢ్యం.....

డి. ఎమ్. కె. విజయానికి కారణాలు

వాన రాకడ, ప్రాణం పోకడ - ఇలాంటి విషయాలను గురించిన భవిష్యత్తును ఊహించడం కష్టం అని మాట సామెతకు అనుకు టూ పుండేవారం ఇదివరకు. వీటికి తోడు ఈనాడు మన దేశంలో జరిగే సాధారణ ఎన్నికలలో ఎవరు వస్తారో, ఎవరు పోతారో చెప్పగలగడం కూడా దాదాపు అంత కష్టంగాను పరిణమించింది. దేశం మొత్తంమీద ఎంతో మంది అతిరథులు, మహారథులు కూలిపోవడం, ఇంతవరకు ఊరు, పేరు ఎక్కువమందికి తెలియని వారు పైకి రావడం, దిగ్గజాలు కాస్త విరిగిపడిపోవడం, లేగదూడలు ఎగిరి దుంకడం, ఇవన్నీ మన కళ్ళ ఎదుటనే కొద్ది రోజులు క్రితమే జరగడం, వీటన్నిటినీ మన సంకల్పాలు చూడకపోతే నమ్మడానికి సందేహిస్తాము, ఆశ్చర్యాలకు అలవాటు పడడం ఆశాభంగాలకు తయారు కావడం ఎన్నికలన్నిటిలోను తప్పని సరియే అవుతాయి. కాని మద్రాస్ రాష్ట్రంలోని ఎన్నికల ఫలితాలను సరిగ్గా ఊహించగలిగిన రాజకీయ జ్యోతిష్కులు ఎక్కడైనా వున్నారేమో నాకు తెలియదు. ఊహించడానికి ప్రయత్నం చేసిన పత్రికారచయితలంతా గురికి జానెడు, బెత్తెడు ఎడంగానే కొట్టగలిగి వుండడం వల్ల సలుగులోపాటు వేసిన తప్పు అందరికు ఈ విలేకరి అంతగా సిగ్గుపడనవసరం లేదనే ఒక విధమైన ధైర్యం కలుగుతున్నది.

వాగ్దానాలు, బాధ్యతలు

విలేకరుల వరకు ఎందుకు? ఈ ఎన్నికలలో గెలుపొందిన రాజకీయ నాయకులు వారి విజయానికి యుద్ధ వ్యూహాలను పన్నడంలో అరితేరిన మేధావులుకూడా వర్తమానం ఈ విధంగా వుండగలదని ఊహించినట్టులేదు. అందువల్లనే ప్రభుత్వ పరిపాలనా బాధ్యతలు, ఆర్థిక విధానాలు మొదలైన ముఖ్య అంశాలపట్ల దృష్టిని కేంద్రీకరించడానికి కొంతకాలం పట్టవచ్చు. రాజ్యాధికారం లభించే విషయం ఊహాగానం స్థాయిలో పున్నప్పుడు వ్యక్తులు చేసే వాగ్దానాలకు, అశాభావాలకు, తీరా పరిపాలనా బాధ్యతలభారం మీద పడినప్పుడు మాట్లాడే తరహాకు మాటికినూరు పాళ్ళు సామ్యం ఉంటుందను కోనక్కరలేదు. ఏ రాజకీయపక్షమైనా ఇంతే. కార్య నిర్వహణకు అవకాశం దొరికిన తర్వాతగాని వ్యక్తులలోని, పార్టీలలోని మంచి చెడులు పూర్తిగా బయటపడవు. రాజకీయ వాతావరణంలో వచ్చే మార్పులు మాత్రం తథ్యం. సామాన్య ప్రజలలో, ముఖ్యంగా విద్యార్థులలో, యువకులలో ఒక విధమైన ఉత్సాహం మాత్రం అన్ని చోట్ల కానవస్తున్నది. ఎన్నికల ఫలితాలు వినడానికి ప్రతి పబ్లిక్ రేడియో వద్ద, ప్రతి పార్టీ కార్యాలయం (ముఖ్యంగా డి. ఎం. కె.) వద్ద వందలు, వేలు శ్రోతలు తీర్థప్రజలుగా గుమికూడడాన్ని బట్టి ప్రజాస్వామ్య పరిపాలనా వ్యవస్థలో ఒక నవ చైతన్యం ఇదివరకటి కంటె కూడా అధికంగా గోచరిస్తున్నది.

కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు

మద్రాస్ శాసనసభలో పార్టీల బలాబలాలు పరిశీలించితే మనకు వెంటనే కనబడేది 1962 లో జరిగిన ఎన్నికల వల్ల వచ్చిన పరిస్థితి పూర్తిగా తారుమారైనట్టే. పూర్వపు అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 200కు పైగా వుండేది. అందులో కాంగ్రెసుకు 139 సీట్లు, డి ఎం, కెకు 49 సీట్లు వుండేవి. ఈ ఎన్నికల తర్వాత రాబోయే అసెంబ్లీలో డి. ఎం. కె. కు 138 సీట్లు, కాంగ్రెసుకు 49 సీట్లు వుంటాయి. మొత్తం 234 స్థానాలవరకు పెరిగిన కొత్త అసెంబ్లీలో స్వతంత్రపార్టీ 20 స్థానాలవరకు సంపాదించుకోగలిగింది. దీనికి బదులు జనసంఘ్, మితవాద పక్షాలపైపు మళ్లిందీ (ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, బీహార్‌లలోవలె లేక వామపక్షాలపైపు (కేరళలోవలె) మళ్ళిందీ రూఢిగా చెప్పలేము. ఎందుకంటే డి. ఎం, కె. పూర్తిగా మితవాద పక్షమా? వామపక్షమా? సాంఘిక, సాంస్కృతిక విషయాలలో దాని ధోరణి ఒక విధంగా వుండవచ్చు. ఆర్థిక విషయాలలో ఎలా వుంటగలదో ఇంకా చెప్పలేము. కాంగ్రెసు వ్యతిరేకశక్తులు (అనివైపులనుంచి) ఇక్కడ అఖండవిజయాన్ని సంపాదించుకోగలిగాయన్న మాట జగద్విదితం ఈశక్తులు విజృంభించినట్టు "ఆంధ్రజ్యోతి" పాఠకులకు ఇదివరకే తెలుసు. కాని ఇవి సామాన్య ప్రజల అదర విశ్వాసాలను ఇంతగా చూరగొన్న విషయం అందరికీ ఆశ్చర్యమే కలుగజేసింది.

అన్నింటికంటె ఆశ్చర్యం-ఆశ్చర్యమే కాదు విస్మయ విభ్రాంతులనడం సబబేమో! — కలుగజేసింది కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ పరాజయం. (ఈ వార్త తనకే విభ్రాంతిని కలిగించిందని చెప్పుకున్నాడు డి. ఎం. కె. నాయకుడు.) ఈ దెబ్బ ఒక వ్యక్తిపై వేసింది అనడం కంటె ఒక రాజకీయ పక్షంపై, ఒక జాతీయ సిద్ధాంత సంప్రదాయంపై మోసినది అంటే ఇతరులు అర్థం చేసుకోవడం సులభం. వ్యక్తిగతమైన లాభ సంపాదనకు, ధనార్జనకు తన దాదాపు అర్థశతాబ్దపు రాజకీయ జీవితంలో శ్రీ కామరాజ్ ఏ పని గాని చేసినట్టు ఆయన శత్రువులు నోటినుంచి కూడా మనం వినే ఎరుగం. ఈ పరిస్థితిలో ఆయన ఓటమి ఈ రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం అవలంభించిన కొన్ని విధానాల వోటమిగా పరిగణించబడ్డది. ప్రత్యర్థి విద్యార్థి నాయకుడు కావడంవల్ల అతడి విజయం విద్యార్థి జనాలా అందరి విజయంగా నగరంలోని కొందరు విద్యార్థులు పరిగణించి, అదే పేరుగల (శ్రీనివాసన్ అని ఆ పేరు) ఒక విద్యార్థికి పూలదండలు వేసి జయ జయధ్వానాలతో సంతోషపడ్డారు ఫలితాలు తెలిసిన ఉదయమే. వారందరిలో మరొక భావం కామరాజ్, భక్తవత్సలంల ఓటమి హిందీభాషా సామ్రాజ్యతత్వానికే ఓటమి అని.

వారికి ఈ ఇద్దరు నాయకులు హిందీవాదులు కారు, వితండవాదులు అంతకన్న కారు. అని తెలుసుకునే ఓటిక. సాపకశంలేదు పాపం. (వీరిద్దరికీ హిందీ భాష రాదేమో కూడా)

హిందీ భాషా విధానం

ఏమైనా కేంద్ర ప్రభుత్వపు ఆలోచనా రహితమైన హిందీభాషా విధానం ఈ రాష్ట్రంలో ఇంతవరకు అధికారంలోవున్న రాజకీయపక్షానికి పెద్ద గొడ్డలిపెట్టుగా మారింది. 1965 జనవరి నెలలో ప్రారంభమైన హిందీ వ్యతిరేక ఉద్యమం రెండేళ్ళలో ఒక విప్లవంగా ప్రజ్వలించి కాంగ్రెసుచు ముప్పు తెచ్చిందని ఏ మాత్రం ఇంగితజ్ఞానం వున్న వారికైనా తేటతెల్లమవుతుంది. ఇప్పటికయినా ఢిల్లీలోని హిందీ ప్రాంతాలలో అధికారవర్గాలలోని హిందీభాషా పాషండివాదులు తెలివితెచ్చుకోకపోతే కేంద్ర ప్రభుత్వానికి, మద్రాసు, కేరళ రాష్ట్రాలలోనే కాక, దక్షిణభారత దేశంలో ఎక్కడా పుంగటు లుండబోవనే గుణపాఠాన్ని నేర్చుకుంటే దేశ కల్యాణానికి మంచిది. దేశం మొత్తంమీద భావసమైక్యతను హిందీభాషను బలపంతంగా ప్రచారం చేయడంవల్ల త్వరగా సాధించవచ్చు అనే వాదానికి అయువు పట్టుగా గాయంతగిలింది మద్రాస్ ఓటర్ల చేతులలో.

ఆహార సమస్య

మరొకటి రెండు కారణాలు. సామాన్య ప్రజలు కొన్ని నెలలుగా, మరికొన్ని వారాలుగా అనుభవిస్తున్న బియ్యపు కొరతను సంబంధించినవి. రేషనింగు పద్ధతి సక్రమంగా జరగకపోవని ఫలితం ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం (వ్యక్తిగతంగా ఎంత సమర్థత, నిజాయితీ కలవాడైనా సరే) మీదనేకాక, ఇతరులమీదకూడా సోకింది, ఒకే పక్షం రెండు దశాబ్దాలు ప్రభుత్వాధికారంలో వుండడంవల్ల అపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు మధ్య పెద్ద అగాధం పెరిగిపోయింది. ఈ మార్పువల్ల ఇది తగ్గుతుందనే ఆశ కొంతమందిలో బాగా పొడసూపింది. ఎందుకైనా మార్పువుంటే మంచిదికదా అని మరికొందరివాదం. ఇది ప్రకృతి సహజం కదా. అంటారువాడు. కొత్త ఒక వింత పాత ఒక రోత అని అందరూ అనుకునే దే, అంతా మనమంచికోసమే అనుకోవడం ఆశావాదుల లక్షణం. వాస్తవికవాదులు మాత్రం "పార్కులాం" (చూద్దాం, వుండండి) అనక మరేమీ చేసేదిలేదు.

—హేమలతా ఆంజనేయులు

"ఎనిమిదవ అసిఫ్‌జా"

మక్కా మసీదులో ముకరంజాకు పట్టాభిషేకం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 — నిజాం వారసుడు నవాబ్ బర్కత్ అలీఖాన్ ముకరంజాకు ఎనిమిదవ అసిఫ్‌జాగా నిన్నపట్టాభిషేకం జరిగింది.

ఇక్కడి మక్కా మసీదులో జరిగిన ఈ మహోత్సవ సందర్భంలో పతాధిపతి, ముకరంజా గురువుఅయిన మౌలానా ఫరీద్ పాషా ఒక ఉన్నత వేదికను అధిష్ఠించి, ప్రార్థనలు జరిపిన తర్వాత ముకరంజాను ఎనిమిదవ అసిఫ్‌జాగా ప్రకటించారు.

ఈ ఉత్సవంలో 15,000 మంది పాల్గొన్నారు. మౌలానా ఫరీద్ పాషా కాక, ఇంకా మౌలానా కుతుబుద్దీన్ హుస్సేనీ, మౌలానా షైఖాన్ అహ్మద్ పత్తాలీ, ప్రిన్స్ మువఖంజా, నవాబ్ దసల్‌జా, అలీ పాషా, తురేబ్ యార్‌జంగ్, ఖుర్షిద్ నవాజ్‌జంగ్, హషీంజా, ఆగా మన్సూరీ ఖురాసనీ కూడా పాల్గొన్నారు.

ఉత్సవానంతరం కొత్త అసిఫ్‌జా మక్కా మసీదులోని అసిఫ్‌జా రాజుల సమాధులపై పుష్పగుచ్ఛాలు వుంచారు. తనను పరామర్శ చేయవచ్చిన వారిని కలుసుకున్నారు.

కీర్తిశేషుడైన నిజాం సమాధిపై రెండు మణుగుల బరువుగల పుష్పమాలను వదిలారు. ఈ ఉత్సవంలో విజాం వంశానికి సన్నిహిత బంధువులు, ఉన్నతాధికారులు మొత్తం 700 మంది పాల్గొన్నారు.

కొత్త నిజాంగా ప్రిన్స్ ముకరంజాకు పరిగణన

ఏటేటా 20 లక్షల భరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 — స్వర్గీయ నిజాం మనుమడు ప్రిన్స్ ముకరంజాను కొత్త నిజాంగా రాష్ట్రపతి గుర్తించారు.

ప్రిన్స్ ముకరంజాను ఆయన తాతగారి బిరుదు సంక్రమిస్తుందని. ఆయనను హిజ్ ఎక్సాల్టెడ్ హైనెస్ మీర్‌బర్కత్ అలీఖాన్ బహదూర్ అని పిలుస్తారని నిన్న ఇక్కడ విడుదలైన అధికారిక ప్రకటన తెలిపింది.

ఈయనకు ఏటేటా 20 లక్షల రూపాయల భరణం ఇస్తారు. తాతగారికి ఇచ్చిన సౌకర్యాలన్నీ ఈయనకు కూడా ఇవ్వబడతాయి.

మద్రాసులోని ట్రిప్లికేన్‌లో ఉద్రిక్త పరిస్థితి

అయిదువేల మంది విద్యార్థులు తరగతులకు గైర్ హాజర్

మద్రాసు, ఫిబ్రవరి 28 — నగరంలో నాలుగు నెలరోలరీ స్కూల్స్‌కు చెందిన దాదాపు అయిదువేలమంది విద్యార్థులు నిన్న తమ తరగతులకు గైరుహాజరైనారు. ఒక విద్యార్థిపైదుకాణదారు ఒకరు దౌర్జన్యంచేశాడన్న ఉదంతంపట్ల నిరసన తెలుపడానికి వారు ఈ చర్యకై కొన్నారు.

కిందటి శుక్రవారంనాడు ట్రిప్లికేన్‌లోని ఒక షాపుముందు ఒక విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఒక విద్యార్థి నాయకుని చేతిలో వోడిపోవడాన్ని గురించి తెలిపే నినాదాలు కొన్నింటిని వ్రాశారట. అందుకు షాప్ ఉద్యోగి ఒకరు అభ్యంతరం తెలిపి, ఆ బాలుని కొట్టాడట.

ఈ సంఘటన గురించి వినగానే అక్కడికి దగ్గరలోవున్న పాఠశాల విద్యార్థులు ఆ దుకాణంపై దాడిచేశారట.

వారాంతపు సెలవుల తర్వాత నిన్న పాఠశాలను తిరిగి తెరచినప్పుడు బాలురు మరల గుమికూడి, దుకాణదారు చేసినదుగా క్షమాపణ తెలుపాలని కోరుతూ అల్లరి చేయడం ప్రారంభించారు.

ఆ సమయంలో డి. ఎం. కె. నాయకుడు శ్రీ వి. ఎస్. నెడుంచెజియన్ జోక్యం చేసికొనగా దుకాణం యజమాని క్షమాపణ లేఖ వ్రాసి యిచ్చాడు. తర్వాత విద్యార్థులను తమ తరగతులకు వెళ్లాలని కోరారు.

లేక విద్యార్థులు తమ క్లాసులకు హాజరు కాకపోవడం, పాఠశాల అధికారులు నిన్న సెలవు ప్రకటించారు.

అచుట్టుప్రక్కలవున్న మరి మూడు పాఠశాలలకు ఈ వార్త తెలియగానే విద్యార్థులు తమ తరగతులను విడిచిపెట్టి వెలుపలికి వచ్చారు. ఆ పాఠశాలలను కూడా తర్వాత మూసివేశారు.

వార్తలలోనివ్యక్తి

శ్రీ అజయకుమార్ ముఖర్జీ

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ ఆఫీసు నుంచి తనను పోలీసుల చేత ఒకప్పుడు గెంటివేయించిన ముఖ్యమంత్రి శ్రీ సి. సి. సేన్‌ను మొన్న అరమ్‌బాగ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఘోరపరాజయం పొందించడం ద్వారా శ్రీ అజయకుమార్ ముఖర్జీ పగతీర్చుకున్నాడని చెప్పవచ్చు. అంతేకాదు - తనను కాంగ్రెసు నుంచి గెంటివేసేవరకు నిద్రపోని అతుల్యఘోష్ ఓటమిని కూడా అరు నెలలు తిరగక పూర్వమే శ్రీ ముఖర్జీ చూడగలిగాడు, మిడ్నాపూర్ గాంధీగా పేరొందిన శ్రీ సి. సి. సేన్‌ను ఓడించడం అంత సులభం కాదు. కాని, దాన్ని శ్రీముఖర్జీ సాధించగలిగాడంటే మిడ్నాపూర్ జిల్లా ప్రజలలో ఆయనకుగల ప్రేమాభిమానాలను ఊహించుకోవచ్చు.

శ్రీ ముఖర్జీకి నిజాయతీ ఎడబడుగాను, నిస్వార్థపరుడుగాను మంచి పేరు వుంది, పది సంవత్సరాలపాటు బెంగాల్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న తరువాత ఆయనకు మంత్రి పదవిపై విరక్తి కలిగింది, మంత్రి అయినవారు తప్పని పరిగా చేయవలసి వచ్చే అవాంఛనీయమైన పనులు, అనుచరులను సంతృప్తిపరచడానికి వారు పడవలసివచ్చే పాట్లు ఆయనకు నచ్చలేదు.

అందువల్లనే, కామరాజ్ పథకంకింద మంత్రిపదవీ పరిత్యాగానికి అవకాశం లభించగానే ఆయన దానికి స్వస్తిచెప్పాడు. లోక సభ సభ్యుడుగాను, పి.సి.సి. అధ్యక్షుడుగాను ఒకేవ్యక్తి వుండరాదన్న నియమాన్ని అనుసరించి అప్పటి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ తన అధ్యక్షపదవిని వదులుకోగా, ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రోద్బలంపై అదాధ్యక్షుడు శ్రీ ముఖర్జీ స్వీకరించాడు.

అయితే, ఈ పదవి నిర్వహణలో కూడా శ్రీ ముఖర్జీ అనేక చిక్కులను ఎదుర్కొనవలసివచ్చింది. మిల్లర్లనుంచి ఎన్నికల నిధి సేకరణను ఆయన వ్యతిరేకించాడు. పర్మిట్ల వంపిణీని నిరసించాడు. ముఖ్యంగా కాంగ్రెసులో దొంగసభ్యత్వాల విషయంలో ఆయన శ్రీఘోష్‌తో విభేదించాడు.

దానితో ఆయన బెంగాల్ కాంగ్రెస్ "బాస్" అతుల్యఘోష్ అగ్రహానికి గురైనాడు. ఆయనను పి. సి. సి. అధ్యక్షపదవినుంచి తొలగించేవరకు శ్రీ అతుల్యఘోష్ నిద్రపోలేదు. తప్పలేదు మే నేడు బెంగాల్‌లో కాగ్రెసు పరాజయం. కాగా, బెంగాల్‌లో కాంగ్రెసు అపజయం. ప్రతిపక్షాల ఘనతకాదు. అది అక్కడి వివేకరహితులైన కాంగ్రెసు నాయకుల స్వయంకృతాపరాధం.

కాంగ్రెసునుంచి వెలికివచ్చిన శ్రీ ముఖర్జీ బంగ్లా కాంగ్రెసును నెలకొల్పాడు. దానికి మొన్నటి ఎన్నికలలో అఖండ విజయం లభించింది. పదమూడు వామపక్షాలు కలి శ్రీ ముఖర్జీని మిశ్రమ మంత్రివర్గ నిర్మాణానికి నాయకునిగా ఎన్నుకున్నాయి.

శ్రీ ముఖర్జీ భారత స్వాతంత్ర్యోద్యమంలో అనేక సార్లు జైలుపాలు వెళ్ళారు. 1942 ఆగస్టు విప్లవంలో ఆయన మిడ్నాపూర్ జిల్లా కర్షకుల తిరుగుబాటుకు నాయకత్వం వహించి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పడిన స్థానిక ప్రభుత్వానికి నాయకత్వం వహించాడు. ఇప్పటికీ ఆయనను "మిడ్నాపూర్ రాజు" అంటారు. "మిడ్నాపూర్ రాజు" "మిడ్నాపూర్ గాంధి"ని ఓడించాడు.

శ్రీ ముఖర్జీ బాగా చదువుకున్నవాడు. గాంధేయ సిద్ధాంతాలలో విశ్వాసం కలవాడు. ఆయన బెంగాలులో ఒక మధ్య తరగతికి చెందినవాడు. ఆయన తమ్ముడు విశ్వనాథ ముఖర్జీ కమ్యూనిస్టు. అన్నదమ్ములిద్దరికీ బొత్తిగా పడదు. ఇద్దరు చాలాసార్లు పరస్పరం పోటీ చేసుకున్నారు కూడా. విజయం ఎప్పుడూ అన్నదే.

జాతీయవాది, గాంధేయ వాది అయిన శ్రీ ముఖర్జీ పదమూడు పార్టీల ప్రతినిధులను ఎంతవరకు సంతృప్తి పరచగలరో తెలియదు; ముఖ్యంగా బైనాపల్ విశ్వాసం లపశ్చిమ బెంగాల్ అతివాద కమ్యూనిస్టులలో అయనకు ఎంతవరకుపొసగగలదో చూడాలి.

శ్రీ ముఖర్జీ వయస్సు 60 సంవత్సరాలు.

—టి

సంఘర్షణకు దారితీసిన పోలింగ్ వివాదం

చార్మినార్ సమీపంలో జరిగిన సంఘటనలో 12 మందికి గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 — చార్మినార్ సమీపంలో నిన్న రాత్రి ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులను బలపరచుతున్న వారి మధ్య జరిగిన సంఘర్షణలో 12మంది గాయపడ్డారు.

గాయపడిన 12 మందిని అరెస్టు చేసినట్లు పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎస్. మూర్తి తెలియజేశారు.

పోలింగ్ విషయమై ఇరువర్గాలకు వచ్చిన వివాదమే సంఘర్షణకు దారితీసినట్లు ఆయన తెలియజేశారు.

సంఘర్షణలో ఇరువర్గాలవారు కర్రలను ప్రయోగించారని ఆయన చెప్పారు. పోలీసులు హుటాహుటిని ఆ ప్రాంతానికి వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఉపఎన్నిక

శ్రీ అర్జున్‌సింగ్ ఎన్నికకు అవకాశం కల్పించే నిమిత్తం

భోపాల్, ఫిబ్రవరి 28 — జనరల్ ఎన్నికలలో ఓడిపోయిన మధ్యప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ అర్జునసింగ్ శాసనసభకు ఎన్నికయ్యే అవకాశాన్ని కల్పించడానికి కొందరు శాసన సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వ ముందుకువచ్చారు.

ఈ ఎం, ఎల్, ఏలు మధ్యప్రదేశ్ ప్రాంతం నుంచి రేవా మహారాజా మద్దతుతో ఎన్నికయినారు. వీరు తమ సంకల్పాన్ని ఒక లేఖలో రేవా మహారాజాకు తెలిపారు. తమలో ఎవరిని రాజీనామా చేయమంటే వారు చేస్తారని వ్రాశారు

ప్రధాని పదవికి అభ్యర్థి నిర్ణయం సమస్య

ఎన్నికతేదీ ప్రకటనతర్వాత ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

ప్రధాని పదవికి అభ్యర్థిని నిర్ణయించే విషయమై రాజధానిలో తీవ్రసమాలోచనలు జరుగుతున్నవి.

కాంగ్రెసు పార్లమెంటరీ నాయకుని ఎన్నిక 12వ తేదీన జరగాలని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించడంతో కాంగ్రెసు నాయకులమధ్య పరుసగా చర్చలు జరుగుతున్నవి.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పార్లమెంటరీ బోర్డు సమావేశాలకు ఇక్కడకు చేరిన కాంగ్రెసు నాయకులు పరస్పరం సంప్రదింపులు జరుపుకొంటున్నారు.

పార్టీ నాయకత్వానికి తిరిగి పోటీ చేయగలనని ప్రధాని ఇందిరా గాంధీ ఈ వారమే ప్రకటించారు కాగా లోగడ పార్టీనాయకత్వానికి పోటీచేసి ఓడిపోయిన శ్రీ మొరార్జీ దేశాయ్ పేరు కూడా ఈ సందర్భంలో వినవస్తున్నది.

పార్టీ నాయకత్వానికి తాను పోటీచేయదలచ్చుట్టు శ్రీ దేశాయ్ ఇప్పటివరకు బహిరంగంగా ప్రకటించలేదు. మార్చి12వ తేదీ ఉదయంవరకు తన ఉద్దేశాన్ని వెల్లడించజాలనని ఆయన అన్నారు. పోటీవున్నప్పటికీ దానివల్ల పార్టీకి ఎట్టి హాని జరగబోదని కూడా ఆయన అన్నారు.

శ్రీ దేశాయ్ నేడు తన నియోజకవర్గానికి బయలుదేరి వెళ్ళారు. మార్చి మూడవ తేదీన ఆయన తిరిగి వస్తారు.

శ్రీ దేశాయ్‌తో శ్రీ దేవర్ చర్చలు

కాంగ్రెసు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. దేవర్ నిన్న శ్రీ దేశాయ్‌ని కలుసుకొని సుదీర్ఘమైన చర్చలు జరిపారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొన్నారు.

రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య నిన్న విడివిడిగా శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ అరుణ్మఘోష్‌లు చర్చలు జరిపారు.

పార్టీ నాయకత్వానికి అభ్యర్థి విషయంలో శ్రీ కామరాజ్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని తెలుస్తున్నది. అయితే ఇతర నాయకులతో ప్రస్తుత పరిస్థితిని గురించి ఆయన చర్చలు జరుపుతున్నారు.

అసెంబ్లీ, లోకసభలలో ఆంధ్ర మహిళలు

హైదరాబాద్, ఫిబ్రవరి 27— మొన్న జరిగిన ఎన్నికలలో ఆంధ్ర అసెంబ్లీకి మొత్తం 26 మంది మహిళలు పోటీచేశారు. వీరిలో పదకొండుమంది విజయంపొందారు. గెలిచిన వారిలో రెండుమందిమంది కాంగ్రెసుకు చెందినవారు. మిగిలిన ఇద్దరిలో ఒకరు రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిని కాగా, మరొకరు కమ్యూనిస్టు.

గెలుపొందిన కాంగ్రెసు అభ్యర్థినులు :

జె. కుముదినీదేవి (వనపర్తి), రామకుమారిదేవి (మాడుగుల), సుమిత్రాదేవి (మేడ్చల్), ముసునూరి కస్తూరిదేవి [గుడివాడ], భవనం జయప్రద (నిజాంకొండ), సరోజినీ పుల్లారెడ్డి (మలక్‌పేట), టి. ఎస్. అనసూర్యమ్మ [తాండూర్పల్లి], బొడ్డపనేని ఇందిర [కైనాలి], ఆర్. రత్నమ్మ [రామాయంపేట].

ఎమ్. ఏమాలాదేవి [చెన్నూరు], జె. ఈశ్వరీబాయి [ఎల్లారెడ్డి], అలాగే లోకసభకు మొత్తం అరుగురు మహిళలు పోటీ చేశారు. వీరిలో ముగ్గురు గెలిచారు. వీరు ముగ్గురు కాంగ్రెసువారే.

గెలిచిన కాంగ్రెసు అభ్యర్థినులు,

టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం), బి. కె రాధాబాయి (భద్రాచలం), సంగం లక్ష్మీబాయి (మెదక్).

లోకసభ ఎన్నికలలో విజయం పొందలేకపోయిన మహిళలు వీరు :

కడప రామసుబ్బమ్మ (కాంగ్రెసు-కడప), వీరబాదనేని విమలాదేవి (కమ్యూనిస్టు-ఏలూరు), చింతా పార్వతి (ఇండి-కాకినాడ).

రాష్ట్రాలలో ఏర్పడే కాంగ్రెసేతర ప్రభుత్వాలకు జనసంఘం మద్దతు

విధానాలను రూపొందించి తగు ప్రాతినిధ్యంఉంటే మిశ్రమ ప్రభుత్వాలలో చేరుతుందని శ్రీ ఉపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏ రాష్ట్రాలలో ఏర్పడినా వాటికి మద్దతు ఇవ్వడమే జనసంఘ విధానమని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ స్పష్టం చేశారు.

కేరళలాంటి రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రాబల్యంతో ఏర్పడే ప్రభుత్వంపట్ల కూడా తమ పార్టీ వైఖరి ఇదేవిధంగా ఉంటుందని శ్రీ ఉపాధ్యాయ సూచించారు.

ఏ రాష్ట్రంలోనైనా మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి జనసంఘం చేతులుకలుపాలా? లేదా? అనే అంశాన్ని పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో, తగు ప్రాతినిధ్యం లేని అవకాశముంటే తప్ప మిశ్రమ ప్రభుత్వాలలో చేరరాదని జనసంఘం నాయకత్వం భావిస్తున్నదని శ్రీ దీనదయాళ్ వివరించారు.

అతివాద, మితవాద కమ్యూనిస్టులు ఉండే ఏ ప్రభుత్వంలోనైనా జనసంఘం చేరే ప్రశ్న ఉదయించబోదన్నారు. తమ పార్టీ అర్థిక విధానాల గురించి పునరాలోచించవలసిన అవసరం ఏర్పడలేదని పబ్లిక్, ప్రయివేటు రంగంపిద్దాంతాల మర్షణలో జనసంఘానికి విశ్వాసం లేదని దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ రెండు విభాగాలు సమర్థంగా పని చేయాలని ఆయన అన్నారు.

భారత అధ్యక్ష పదవికి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్

భారత యూనియన్ అధ్యక్ష పదవికి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్‌ను తమ అభ్యర్థిగా వామపక్షాలన్నీ ప్రతిపాదించాలని జనసంఘం కోరబోతున్నది.

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా శ్రీ దేశ్‌ముఖ్ పదవీకాలం నేటితో పూర్తి అయింది.

ఇంకా జనసంఘం అవసరమైతే భారత అధ్యక్షి పదవికి శ్రీ దేశ్‌ముఖ్‌ను ప్రత్యామ్నాయంగా మాజీ అటార్నీ జనరల్, రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎం. సి. సెత్వాలాడ్, ప్రఖ్యాత అర్థశాస్త్రజ్ఞుడు, రాజ్యసభ సభ్యుడు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్, పారిశ్రామిక చేత ఎ. రామస్వామి, ముదలియార్ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, భారత పూర్వ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. సి. మహాజన్ పేర్లను సూచించవచ్చునని తెలిసింది.

నిన్న జనసంఘ అధ్యక్షులు శ్రీ బల్‌రాజ్ మధోక్, శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ ఎం. పి. ప్రధాన కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ ఇతర పార్టీ సభ్యులు భారత అధ్యక్ష పదవికి ప్రతిపాదించవలసిన అభ్యర్థిని గురించి ఆలోచించారు.

అన్ని ప్రతిపక్షాలకు కాంగ్రెసుకు శ్రీ దేశ్‌ముఖ్ పేరు ఆమోదయోగ్యంగా వుండగలదని వారు తలంచారు.

జనసంఘం విజయాల పట్ల సంతృప్తి

నార్గవ జనరల్ ఎన్నికలలో రాష్ట్ర శాసనసభలందు రెండవ ప్రతిపక్షంగాను పార్లమెంటులో కాంగ్రెస్, స్వతంత్రపార్టీల తర్వాత మూడవ పక్షంగాను జనసంఘం గెలువడంపై జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ సంతృప్తిని కనబరచారు.

తమ పార్టీ ఒక్కొక్క ఎన్నికలలో బలాన్ని పెంచుకుంటూ ప్రజా హృదయాలలో స్థానాన్ని సంపాదించుకుంటున్నదని స్పష్టమవుతున్నదన్నారు.

1952 ఎన్నికలలో జనసంఘం 35 అసెంబ్లీ స్థానాలను గెలవగా 1957 లో 46 స్థానాలను 1962లో 116 స్థానాలను, 1967 లో 255 స్థానాలను సంపాదించినదని ఇదేవిధంగా పార్లమెంటులో 1952లో 3 స్థానాలు, 1957 లో 4 స్థానాలు 1962 లో 14 స్థానాలు 1967 లో 35 స్థానాలను సంపాదించుకొన్నదని ఆయన సూచించారు.

ఈ తడవ జనసంఘం యు.పి, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ ఢిల్లీలలో గమనార్హంగా బలాన్ని పెంపొందించుకున్నది.

యు.పి. శాసనసభలో 1962 లో 42 స్థానాలను మాత్రమే గెలువగల్గితే ఇప్పుడు 98 స్థానాలు అనగా రెట్టింపు సీట్లను సంపాదించుకొన గల్గింది.

బీహార్ శాసనసభలో 1962న కేవలం మూడు స్థానాలను కలిగివున్న జనసంఘం ఈ తడవ 26 స్థానాలను గెల్చుకున్నది. మధ్యప్రదేశ్‌లోకూడా జనసంఘం విజయాలు 41 నుంచి 78 కి పెరిగాయి.

ఈ పార్టీ తొలిసారిగా మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ గుజరాత్ శాసనసభలలో ప్రవేశించింది. మహారాష్ట్రలో నాలుగు, ఆంధ్రలో మూడు, గుజరాత్‌లో ఒక స్థానాన్ని గడించింది. పశ్చిమ బెంగాల్ శాసనసభకు జనసంఘం అభ్యర్థి ఒకరు ఎన్నికయినారు. 1962 లోను, 1967 లోను ఒక సీటును కూడా పశ్చిమ బెంగాల్ శాసనసభకు ఈ పార్టీ గెలవగలుగలేదు. 1962లో మాత్రం పార్టీ స్థాపకులు కీ. శే. శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ప్రతిభ విశేషాలవల్ల ఎనిమిది సీట్లను పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి గెలువగల్గింది.

మధ్యప్రదేశ్‌లోని సాగర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి జనసంఘ అభ్యర్థి కేవలం వెయ్యి ఓట స్వల్ప మెజారితో గెల్చారని లోకసభకు పోటీచేసిన తొమ్మిదిమంది జనసంఘ అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో ఓడిపోయారని (హర్యానాలో విరూర్నాల్ నియోజకవర్గం నుంచి పోటీచేసిన జనసంఘ అభ్యర్థి స్వామి రామేశ్వరానంద కేవలం 200 ఓట్లలో ఓడిపోయారు) వలువురు 15 వందల ఓట్ల తేడాతోను, కొందరు మూడువేల ఓట్ల తేడాతోను ఓడారని శ్రీ ఉపాధ్యాయ వివరించారు. ప్రజలు తమపై వుంచిన విశ్వాసానికి అనుగుణంగా జనసంఘం ప్రజాసేవ చేయగలదని తమ ప్రాబల్యాన్ని కొత్త ప్రాంతాలకు విస్తరింప చేసుకుంటుందని ఇప్పటికి తమ శాఖలు వున్నచోట ఇంకా కృషిచేసి బలపడగలదని వివరించారు.

కొత్త పార్లమెంటరీ సంప్రదాయం

అవిశ్వాస తీర్మానంవల్లనో బడ్జెట్టును ఆమోదించేయడంలో ఓడిపోతేనో తప్ప ఏ ఇతర అంశాలపై అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఓటు జరిగినా పదవి నుంచి తప్పుకొనే అవసరం లేకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయాన్ని ఏర్పరచవలసిన అవశ్యకత కలదని జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ సూచించారు.

ఇట్టి సంప్రదాయంవల్ల మన దేశంలో ఎక్కువ రాజకీయ స్థిరత్వం ఏర్పడగలదని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

అధికారంలో ఉన్న పక్షానికి వ్యతిరేకంగా శాసనసభలో ఏ అంశంపైనైనా వ్యతిరేకంగా ఓటు జరిగే పక్షంలో రాజీనామా ఇవ్వడం అనేది కేవలం రెండు పార్టీలేకల బ్రిటన్ లాంటి దేశానికి తగును కాని బహు

(మిగతా 4 వ పేజీలో)

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసేతరప్రభుత్వం

జనసంఘం, ఎస్.ఎస్.పి. నాయకుల చర్చలు

లక్నో, ఫిబ్రవరి 28—ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడడానికి ఎక్కువగా అవకాశాలు కనబడుతున్నాయి. ముఖ్య ప్రతిపక్షమైన జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు నిన్న ఇక్కడ సమావేశం కావడంతో ఈ విషయం ద్రువపడుతున్నది.

రెండు రాజకీయ పార్టీల నాయకుల మధ్య జరిగిన చర్చల వివరాలు తెలియరాలేదు రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటు చేసే విషయమై నేడు అంతా కలసి చర్చలు జరపడానికి కమ్యూనిస్టులో సహా అన్ని పార్టీల నాయకులను ఒప్పించడంలో ఎస్.ఎస్.పి నాయకులు కృతకృత్యులైనట్లు భావించబడుతున్నది.

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీరాజ్ నారాయణ్ ప్రజా సోషలిస్టు, స్వతంత్ర పార్టీలలో రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని స్థాపించే అవకాశాలను గురించి సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తున్నది.

ఎస్. ఎస్. పి. జనసంఘం నాయకుల మధ్య సమావేశం 70 నిముషాలపాటు జరిగింది.

కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యతతో తమలో సహకరించవలసిందిగా కాంగ్రెసేతర సభ్యులకు ఈ సమావేశంలో విజ్ఞప్తి చేయడం జరిగింది.

కారు ప్రమాదంలో అస్సాం వ్యవసాయ మంత్రికి గాయాలు

సిలార్, ఫిబ్రవరి 27— ఇక్కడకు 30 మైళ్ళదూరంలోవున్న గోప్రా సబ్ జిల్లాలోవున్న కారు ప్రమాదంలో గాయపడిన అస్సాం వ్యవసాయ మంత్రి శ్రీ మోయినుల్ హక్ చౌధురిని ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీ చౌధురి ప్రయాణంచేస్తున్న కారు కర్రపంతెనను ఢీకొని రోడ్డుమీదనుంచి తారిపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది.

స్టీరింగ్ చక్రంపట్ట వున్న శ్రీ చౌధురికి మొహంపైన, ఛాతీపైన గాయాలు తగిలాయి ఆయనతోకూడా ప్రయాణంచేస్తున్న ఆయన కూతురికికూడా గాయాలు తగిలాయి.

ఉత్తర ప్రదేశ్‌లో మూడవ సూపర్ మార్కెట్ ఫిబ్రవరి 26వ తేదీనుంచి పని చేస్తున్నట్టు అలహాబాద్ వార్త.

వర్గీకృత ప్రకటన

కావలెను

భారత గురుకుల్ రెసిడెన్షియల్ హైస్కూలు, రాజమండ్రిలో 1-7-1967 నుండి పనిచేయుటకు సమర్థత, అనుభవం గల హెడ్‌మాస్టరు కావలెను. ఒక కాపిని జిల్లా విద్యాశాఖాధికారి, తూర్పుగోదావరి, కాకినాడ-3కు పంపుకోగలరు. కరస్పాండెంటు, ఎన్. వి. జి. ఆర్. హైస్కూలు, రాజమండ్రి-2 కు 3-3-1967 తేదీలోగా దరఖాస్తు చేయండి.

కరస్పాండెంటు.

యు. పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ

మార్చి 7 వ తేదీన నాయకుని ఎన్నిక

లక్నో, ఫిబ్రవరి 28— ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక మార్చి ఏడవ తేదీన జరగగలదు.

వీరపత్రి శ్రీమతి పెరిన్ కారాబోర్కర ఫిబ్రవరి 27 వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో ఒక ట్రాన్‌స్ఫిడర్‌ను బహూకరించినట్లు పూనా వార్త.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వం

పోటీ తప్పనిసరి కాగలదా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27— కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకత్వానికి పోటీ తప్పనిసరి కావచ్చునని నేటి రాత్రి వాతావరణాన్నిబట్టి తెలుస్తున్నది.

తిరిగి ప్రధాని ఇందిరాగాంధి, శ్రీ మొరార్జీ దేశాయ్‌ల మధ్యనే పోటీ జరిగే సూచనలున్నవని భావింపబడుతున్నది.

అయితే, పోటీని నివారించడానికి కృషి జరుగుతున్నది. మార్చి 12వ తేదీ ఉదయం వరకు ఈ కృషి కొనసాగగలదు.

ఎన్నికలలో దెబ్బతిన్నందున ఇప్పుడు నాయకత్వానికి పోటీ జరిగితే, దానివల్ల పార్టీ మరింతగాబలహీనపడగలదని కాంగ్రెసు అధిష్ఠానవర్గం సభ్యులు కొందరన్నారు.

రాజస్థాన్‌లో ప్రతిపక్షాల బలం

వివరాలు తెలపాలని గవర్నర్ సూచన

జైపూర్, ఫిబ్రవరి 27— రాజస్థాన్‌లో ప్రతిపక్షాల కలయికను గురించిన వివరాలు తెలపాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు మహర్వాల్ లక్ష్మణ్‌సింగ్‌కు గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ లేఖ వ్రాశారు.

184 మంది సభ్యులుగల శాసనసభలో తమను 43 మంది బలపరుస్తున్నట్లు తెలుపుతూ, లక్ష్మణ్‌సింగ్ వ్రాసిన లేఖకు సమాధానంగా గవర్నర్ ఈ లేఖ వ్రాశారు.

గవర్నర్ లేఖకు నేటి రాత్రి బహుశా జవాబు పంపగలమని శ్రీ సింగ్ పత్రికల వారితో అన్నారు.

శ్రీ లక్ష్మణసింగ్ నిన్న గవర్నర్‌ను కలుసుకున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం

సిమ్లా, ఫిబ్రవరి 27—అసెంబ్లీలో మెజారిటీ రావడంతో హిమాచల్‌ప్రదేశ్‌లో మంత్రివర్గాన్ని కాంగ్రెసు నిర్మిస్తుంది, ఇదివరకెన్నడూ లేనంతగా ఈసారి కాంగ్రెసు తీవ్రంగా ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వస్తుందని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

60 మంది సభ్యులు వుండే హిమాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీలో 55 స్థానాలలోను 33 స్థానాలను కాంగ్రెసుగెలుచుకొంది. (అయిదు స్థానాలలో ఏప్రిల్‌లో పోలింగ్‌జరుగుతుంది.)

ప్రతిపక్షంలో ఏడుగురు జనసంఘం సభ్యులు, 13మంది ఇండిపెండెంట్ సభ్యులు ఇద్దరు మితవాద కమ్యూనిస్టులు వుంటారు.

1962 లో కాంగ్రెసుకు అసలు ప్రతిఘటనేలేదు. అప్పుడు జనసంఘం సభ్యుడు ఒక్కరూ ఎన్నిక కాలేదు. ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులూ తర్వాత కాంగ్రెసులో చేరారు.

సైన్యంలోకి రిక్రూట్‌మెంటు

గుంటూరు, ఫిబ్రవరి 28 — ఈ కింది ప్రదేశాలలో మార్చి నెలలో అయా తేదీలలో సైన్యం, నౌకా దళాలలోకి రిక్రూట్‌మెంటు జరిగుతుంది.

16వ తేదీన ఒంగోలు పి.డబ్ల్యు.డి. ఇన్‌స్పెక్షన్ బంగాళా. 17నవీరాల.ఎ. పి. ఆర్. టి. పి. ప్రయాణీకుల బంగాళా, 18న బాపట్ల మునిసిపల్ ట్రావెలర్స్ బంగాళా, 19న రేపల్లె మునిసిపల్ ట్రావెలర్స్ బంగాళా. 20న తెనాలి పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షన్ బంగాళా, 21, 22 వ తేదీలలో విశాఖపట్నం డి. ఎస్. ఎన్. ఎ. బోర్డు ఆఫీసు.

గుంటూరు ప్రాంతి రిక్రూటింగు ఆఫీసులో 1, 2, 3, 13, 14, 15, 25, 27, నుంచి 31 తేదీలలో రిక్రూట్‌మెంటు జరుగుతుంది.

మద్రాసు అసెంబ్లీ రద్దు

మద్రాసు, ఫిబ్రవరి 28— మూడవ మద్రాసు అసెంబ్లీని నేడు గవర్నర్ రద్దు చేశారు.

1967 మార్చి ఒకటవ తేదీ నుంచి కొత్త శాసన సభ నిర్మితమైనట్టు ఎలెక్షన్ కమిషన్ అధికార ప్రకటన జారీ చేయనున్నది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎన్. కాశ్యప్ ఫిబ్రవరి 25వ తేదీన మాట్లాడుతూ గుజరాత్ పెట్రోల్ శుద్ధి కర్మాగారల మార్చినుంచి ఇరవై లక్షల టన్నుల పూర్తి ప్రమాణంమేరకు పనిచేయగలదని ప్రకటించినట్టు బరోడా వార్త.

హరియానా కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ

నాయకుడుగా శ్రీ భగవత్ దయాళ్‌శర్మ ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27— హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్‌శర్మ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకునిగా ఎన్నికైనారు.

హర్యానా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం నేడు జరిగింది. 48 మంది సభ్యులలోను 35 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

హర్యానాలో కాంగ్రెసు పునర్విజయం సంపాదించడానికి ముఖ్యకారకులైన శ్రీ భగవత్ దయాళ్‌శర్మ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఎన్నికావాలని పార్టీ సభ్యులు అభిలషిస్తున్నారని ఈ సమావేశం అమోదించిన తీర్మానం వివరించింది.

హోంమంత్రి కాని ఐదుముగ్గురు సభ్యులలోను నలుగురు శ్రీ శర్మ నాయకుడుగా ఎన్నిక కావడానికి తమ సమ్మతిని తెలిపారని శాసన సభ్యుడు శ్రీ హరిద్వారిలాల్ తెలిపారు.

ఈ తీర్మానాన్ని వెంటనే రాష్ట్రపతికి, ప్రధానికి పంపించారు.

సమావేశాన్ని స్వల్పవ్యవధిలో ఏర్పాటు చేసినందున మిగతా ఐదుముగ్గురు సభ్యులు హాజరుకాలేకపోయారని శ్రీ హరిద్వారిలాల్ చెప్పారు.

పోలింగ్ సిబ్బందిపై నాగదుండగుల దాడి

ఇంఫాల్, ఫిబ్రవరి 27— నాగ సాయుధ తిరుగుబాటుదారులు తెగునోపాల్ సబ్‌డివిజన్‌లోని లారంగ్ వద్ద పోలింగ్ ఉద్యోగుల బృందాన్ని అటకాయించి వారిపై కాల్పులు జరిపారని ఇక్కడకు అధికారీయా అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

పోలింగ్ ఉద్యోగులకు రక్షకులుగా వెడుతున్న మణిపూర్ రైఫిల్స్ దళం సిపాయిలు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ ప్రదేశానికి హుటాహుటిన ఒక సైనిక పటాలాన్ని పంపించారు.

రాష్ట్రపతితో ప్రధాని భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌ను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు కలుసుకున్నారు

మధ్యప్రదేశ్‌నుంచి లోకసభకు, రాష్ట్ర విధాన సభకు పోటీచేసిన ఇండిపెండెంట్లలో 95 వంతుల మందికిపైగా ధరావతులను కోల్పోయినట్టు భోపాల్ వార్త.

నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల

1966లో మొత్తం ప్రపంచంలో ఒకే ధోరణి కానవచ్చినదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27— నిత్యజీవితావసర వస్తువుల ధరలలో పెరుగుదల ప్రపంచ వ్యాప్తంగా కానవస్తున్నదని ఐక్యరాజ్య సమితి పరిశోధనలో వెల్లడైనది.

ఈ పరిశోధనలో వందపైగా దేశాల నుంచి భోగట్టాను సేకరించారు. 1966 వ సంవత్సరంలో ప్రపంచమంతటా ధరలు నానాటికి పెరిగినట్టు ఆ భోగట్టా తెల్పుతున్నది.

శ్రీనగర్‌లో శ్రీ కె. వి. కె. సుందరం

శ్రీనగర్, ఫిబ్రవరి 28— చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం నిన్న ఇక్కడకు వచ్చారు. అనంత నాగ్ జిల్లా పోషియన్ నియోజకవర్గంలోని రెండు పోలింగ్ కేంద్రాలలో తిరిగి ఎన్నికలు జరగాలని ఓటర్నింగ్ ఆఫీసర్ నిపారసు చేసిన దృష్ట్యా ఆయన ఇక్కడకువచ్చారు. ఈ విషయమై అయన తన నిర్ణయాన్ని మొన్న ప్రకటించారు.

"ప్రజల ప్రాథమిక హక్కులను రద్దుచేసే అధికారం పార్లమెంటుకు లేదు"

—సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—

పార్లమెంటు అధికార పరిధికి లోబడకుండా ప్రాథమిక హక్కులను రాజ్యాంగం వుంచినదని ప్రాథమిక హక్కులను రద్దుచేసే, లేక సంక్షిప్తీకరించే రాజ్యాంగం సవరణలను చేసే అధికారం పార్లమెంటుకు లేదని సుప్రీం కోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

ఒకటవ, నాలుగవ, పదిహేడవ రాజ్యాంగసవరణలు క్రమబద్ధమైనవని ఈ కోర్టు ఇదివరకు చేసివున్న నిర్ణయాలను మార్పు చేయాలని కోరుతూ దాఖలుచేసిన మూడు రిట్ దరఖాస్తులను త్రోసిచేస్తూ సుప్రీం కోర్టు 6-5 మెజారిటీతో తీర్పు యిచ్చింది

దరఖాస్తులపై వాదనలను విన్న 11 మంది న్యాయమూర్తులు ప్రస్తుత ఆక్షేపణను గురి అయిన రాజ్యాంగం సవరణలు క్రమబద్ధమైనవని అంగీకరించినప్పటికీ ఈ నిర్ణయానికి వారు భిన్న మార్గాలలో వచ్చారు.

సవరణలను కాదని త్రోసివేస్తే 1950 నుంచి ఇప్పటివరకు వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాన్ని వమ్ము చేసినట్టు కాగలదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావుతో సహా బదుగురు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఇందువల్లనే, ప్రాథమిక హక్కులను భవిష్యత్తులో చేసే సవరణలు చెల్లనేరవని వీరు ప్రకటించారు.

ప్రాథమికహక్కుల శాశ్వత స్వభావాన్ని చాటిచెప్పడంలో వీరితో కలిసిన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా మాత్రం, ఈ మూడు సవరణలను చిరకాలం కొనసాగించి అంగీకరించి వున్నందున ఇప్పుడు వీటిని సవాలుచేయడంతగదని, తనఅభిప్రాయంలో ఇటువంటి సవరణలు ఇకముందు చెల్లనేరవని అన్నారు.

ప్రాథమిక హక్కులను రద్దుచేసే, లేక సంక్షిప్తీకరించే అధికారం పార్లమెంటుకు వున్నదని, 1951 లోను, 1965లోను సుప్రీం కోర్టు చేసిన నిరయాలతో తాము ఏకీభవిస్తున్నందున ఈ సవరణలు చెల్లుతాయని మిగతా ఐదుగురు న్యాయమూర్తులు అన్నారు.

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులకు సంబంధించి వున్న నిబంధనలను సవరించే అధికారం పార్లమెంటుకు ఇవ్వడం రాజ్యాంగం నిర్మాతల ఉద్దేశం కాదని తన తరఫున, మిగతా నలుగురు జడ్జీల తరఫున మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె.సుబ్బారావు చెప్పారు.

పార్లమెంటుకు అట్టి అధికారం ఇవ్వడం వలన అధికారంలోవున్న పార్టీ తనంతతానుగా గాని ఇతర పార్టీలతో కలసిగాని, ఒక్క దెబ్బతో ప్రాథమిక హక్కులను రద్దు చేయవచ్చునని, ఇట్టి నవకాశాన్ని అధికారంలో వున్న పార్టీకి కలిగించినట్టవుతుందని ఆయన అన్నారు.

రాజ్యాంగంలోని "డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్" అమలుచేయడానికి ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు వుండాలన్న ప్రతిపత్తి వాస్తవానికి ఈ జడ్జీలు ఇలా అభిప్రాయంవెలిబుచ్చారు: "ప్రాథమిక హక్కులను రద్దుచేయకుండా, సంక్షిప్తంచేయకుండా డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌ను అమలుచేసేందుకు వీలుగా రాజ్యాంగం సుగమంగా వున్నది."

మార్గదర్శక సూత్రాలను [డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్] అమలు చేసేందుకు శాసనాలను పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభలు చేయవచ్చునని, అట్టి శాసనాలను ఒక సమర్థమైన శాసనసభ చేసినదా, లేదా అని తేల్చవలసినది సుప్రీంకోర్టు అని ఈ న్యాయమూర్తులు అన్నారు.

అయితే, రాజ్యాంగం హామీ యిచ్చిన ప్రాథమిక హక్కులను సవరించాలంటే ఆ పనిని ప్రత్యేకంగా విధించిన రాజ్యాంగ నిర్మాణ సంఘం చేయవలసి వుంటుందనే అభిప్రాయాన్ని న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా వెలిబుచ్చారు.

మెజారిటి తీర్పు

మన న్యాయపరిధి చరిత్రలో మొదటిసారిగా గతానికి కాకుండా భవిష్యత్తుకు వర్తించే తీర్పును చీఫ్ జస్టిస్ ప్రకటించారు. దీన్నిబట్టి సవాలు చేయబడిన రాజ్యాంగం సవరణ ప్రాథమిక హక్కులను తగ్గించి వేస్తున్నప్పటికి చెల్లదాటకాగల వీలు కలుగుతున్నది.

ఈ తీర్పు వెలువడిన తేదీనుంచి ప్రాథమిక హక్కులను రద్దుచేయడానికి, లేదా తగ్గించి వేయడానికి పార్లమెంటుకు అధికారం వుండదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో అధిక సంఖ్యాకులు తీర్పు చెప్పారు.

ఈ సూత్రాన్ని బట్టి, ప్రస్తుతం దాఖలు చేయబడిన రిట్ పిటిషన్లలో సవాలు చేయబడిన రాజ్యాంగం 17 వ సవరణ, అంతకు ముందు చేయబడిన సవరణలు రాజ్యాంగ రీత్యా క్రమబద్ధమయినవిగానే పరిగణింపబడతాయి

రాజ్యాంగం 17 వ సవరణ చెల్లనేర

వియత్నాం సమస్యపట్ల అమెరికా మోసపు విధానం

హనోయ్ స్థావరాలపై నౌకాదళం దాడివల్ల స్పష్టమైనదని ప్రెసిడెంట్ పడ్‌గోర్నీ విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 28 —

వియత్నాం సమస్యపట్ల అమెరికా వైఖరి మోసంతోను, అహంకారంతోను కూడినదని సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ పడ్‌గోర్నీ నిన్న రాత్రి నిశితంగా విమర్శిస్తూ, ఉత్తర వియత్నాంపై విమానాలు, నౌకల ద్వారా దాడులు జరపడం ఈ విషయాన్ని రుజువు చేస్తున్నదని పేర్కొన్నారు.

ఇథియోపియా రాజు హెయిలీ సెలాసీ గౌరవార్థం క్రెమ్లిన్‌లో ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా నౌకాదళం కూడా దాడులు జరపడం ప్రారంభించిన తర్వాత దాని విధానాన్ని ప్రెసిడెంట్ పడ్‌గోర్నీ వివరించడం ఇదే ప్రథమం. అమెరికా చర్య "ఉన్మాద చర్య" అని సోవియెట్ పత్రికలు తీవ్రంగా విమర్శించినవి.

వియత్నాంలో శాంతికోసం తాము తీవ్ర కృషి చేస్తున్నట్టు అమెరికా చేస్తున్న ప్రచారంలోని మోసం, ఉత్తర వియత్నాంపై బాంబులు వేయడంతో స్పష్టమైనదని పడ్‌గోర్నీ చెప్పారు.

ఉత్తర వియత్నాంపై విమానదాడులకు తక్షణం సైనిక చర్యలకు సన్నద్ధమైన పక్షంలో సంఘర్షణలు ప్రారంభం కాగలవని ఇటీవల హనోయ్ చేసిన ప్రతిపాదనలను పడ్‌గోర్నీ గట్టిగా సమర్థించారు.

రంగూన్‌లో హనోయ్ ప్రతినిధులతో ఉ థాంట్ చర్చలు

రంగూన్, ఫిబ్రవరి 28 — రంగూన్‌కు ఉత్తరవియత్నాం నుంచి ముగ్గురు సీనియర్ ఉద్యోగులు వచ్చడంతో సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ వియత్నాంతో శాంతి సాధనను గురించి చర్చలు జరపగల రన్న వదంతులు వ్యాపించినవి.

విశ్రాంతికోసం ఉ థాంట్ ఇక్కడకు వచ్చారు స్వదేశం వెళ్ళిన ఉత్తరవియత్నాం కాన్సల్-జనరల్ లిబుంగ్-సన్ తలవని తలంపుగా నిన్నరాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు. ఆయనతో పాటు మరిద్దరు సీనియర్ ఉద్యోగులు కూడా ఇక్కడకు వచ్చారు.

వియత్నాంలో శాంతి స్థాపనను గురించి హనోయ్ ప్రతినిధులతో చర్చలు జరపగల రని వచ్చిన వదంతులను గురించి వ్యాఖ్యానగా అటువంటి ఉద్దేశం ఏమీలేదని సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ తెలియజేశారు.

రష్యాతో ముఖాముఖి పోరాటానికి జాన్సన్ వైముఖ్యం

వాషింగ్టన్, ఫిబ్రవరి 28 — ఉత్తర వియత్నాం తీరంలో వున్న రష్యన్ నౌకలను ముంచివేయడం ద్వారా సోవియెట్ యూనియన్‌తో ముఖాముఖి యుద్ధానికి తలపడాలని జాన్సన్ కోరడంలేదు.

నౌకలు వియనించే మార్గాలలో అణ్వాయుధాలు చేస్తున్న అమెరికా అధికారులు జారీ చేసిన ఉత్తర్వులలో ఈ విషయం స్పష్టమైనది

"ఎదుటిపక్షంతో చర్చలకు అమెరికా సిద్ధమే"

టోక్యో, ఫిబ్రవరి 28 — 1954, 1962 జనీవా మహా సభలను ఏర్పాటు చేయడం ద్వారాగాని, రహస్యంగా చర్చలు జరపడం ద్వారాగాని వియత్నాం యుద్ధంలో ఎదుటి పక్షం వారితో సంధానాలకు అమెరికా సిద్ధంగా వున్నదని సమికిలోని అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నిన్న రాత్రి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

జానవిస్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసు కు టోక్యోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పైవిధంగా పేర్కొన్నారు. వియత్నాం సమస్యను యుద్ధంద్వారా పరిష్కరించాలని అమెరికా కోరడంలేదని ఆయన అన్నారు. ఉగాది యుద్ధ విరమణ సందర్భంలో హనోయ్ చేసిన శాంతి ప్రతిపాదనలను అమెరికా తిరస్కరించలేదని కూడా గోల్డ్‌బర్గ్ చెప్పారు.

కడచిన వారంలో 2461 మంది గెరిల్లాల మృతి

సైగాన్, ఫిబ్రవరి 28 — కడచిన వారంలో దక్షిణ వియత్నాంలో జరిగిన పోరాటంలో మొత్తం 2461 మంది గెరిల్లాలు మరణించినట్టు దక్షిణవియత్నాం సైనిక కార్యాలయం ప్రకటించింది.

దానాంగ్ వైమానిక స్థావరంపై వియత్నాంగ్ గెరిల్లాల దాడులవల్ల దాదాపు 30 మంది వియత్నాం పౌరులు మరణించారు. 70 మంది గాయపడినారని కూడా ఆ కార్యాలయం తెలియచేసింది.

పర్యవేక్షక సంఘానికి ఉత్తరవియత్నాం నిరసన

ఉత్తర వియత్నాంలోని పెక్కు నదులలో అమెరికా ఆయుధసామగ్రి పాతరలను నింపడం వల్ల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి ఉత్తర వియత్నాం నిన్న నిరసన తెలియజేసింది.

ఇది అమానుషచర్య అని ఉత్తర వియత్నాంపై యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి ఉద్దేశించిన కొత్త చర్యఅని ఆ సందేశంలో వర్ణించినట్టు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెలియచేసింది.

అమెరికా శాంతి ప్రతిపాదనలను ఉత్తర వియత్నాం ప్రధాని అంగీకరించారట

న్యూయార్క్, ఫిబ్రవరి 28 — ఉత్తర వియత్నాంపై వినూత్న దాడులకు ముందుగా స్వస్తి చెప్పాలన్న షరతును గురించి పట్టుబట్టకుండానే శాంతి చర్చలు జరగాలని గత డిసెంబర్‌లో అమెరికా చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ అంగీకరించారని అమెరికన్ పత్రిక తెలియ జేసింది.

అయితే డిసెంబర్ 13 వ తేదీన హనోయ్‌లోని పౌర ప్రాంతాలపై అమెరికా విమానాలు దాడులుజరపడంతో ఉత్తరవియత్నాం ఆ ప్రతిపాదనను విరమించుకొన్నట్టు ఆ పత్రిక తెలియ జేసింది.

జాన్సన్ వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 28 — కమ్యూనిస్టులను వియత్నాంలో పెకుగ్రామాలపై దాడులు చేయడం ద్వారా తమ ఆధిపత్యం నిలుపుకోవాలని ఉత్తర వియత్నాం ప్రయత్నిస్తున్నదని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

ఏ జంటకు కావలెను

కాశ్మీరి టూత్ పుష్ పిసిపి అనుకూలతకు సమంజస కావలెను. మంచి ఆదాయం. బహుమతులు అవసరం. ఉచిత కాంటాక్ట్‌కు వ్రాయండి.

KASHMIR BEAUTY HOUSE, P. B. 65, Jullundur City - 49

గడియారం రు. 6/-లు మాత్రమే

మా చెయిన్ సిస్టమ్ స్విస్ లీవర్ కింద, 15 జువెల్స్. అయిదు సంవత్సరాల గ్యారంటీ గల రిస్ట్ వాచ్‌ను మీకు రు. 6/- లకే పొందవచ్చు. పోస్టేజి రు. 1.25 పై. అదనం. మా హామీపూర్ణ సంతృప్తి ప్రచారానికి ఈ స్విస్ వాచ్‌లు పంపబడినవి. నవ్వుచిల్ల సొమ్ము వాపసు చేయబడుతుంది.

London Trading Agency, Watch Suppliers (A.J. V.) P. B. No 6, JullundurCity.

రూ 10 లకే రేడియో

బేటరీ సెల్సులో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని రకాలకూ గ్యారంటీ గల జపాన్ తయారీ. ప్రపంచంలో సాంకేతికంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2.00 అదనం. తోలుకేసు ఉచితం. వి. పి. పి. కి రాయండి. నవ్వుచిల్ల సొమ్ము వాపసు చేయబడును.

American Trading Agency Durgiana (R-3) Amritsar

మొదటి తారీఖున క్రమంగా పొదుపు చేయండి

కోస్టు అకౌంటులో ఒక క్యూము తెరవండి లైసెన్సు డిపాజిట్ అకౌంటును తెరవండి.

డిపాజిట్లకు రావడి తక్కువ కట్టింపులు వుంటాయి. ఆకర్షణీయమయిన వడ్డీ రేటు లభిస్తాయి.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA-66/101

అసెంబ్లీకి తెన్నేటి రాజీనామా?

నిర్ణయించడానికి వివిధసంఘాల ప్రతినిధులతో ప్రముఖ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 28 — విశాఖపట్నం నుంచి లోకసభ, అసెంబ్లీ రెండు ఎన్నికైన ప్రజా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఏ నిర్ణయాన్నైనా రాజీనామా నివ్వాలన్న విషయమై ఆయనకు సలహానివ్వడానికి వివిధ సంఘాలు ముఖ్యంగా కమ్యూనిస్టులకు చెందిన ప్రతినిధులతో ఒక ప్రముఖ ఏర్పాటయింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం రాజీనామా చేసిన స్థానానికి పోటీ చేయవలసిన అభ్యర్థిని కూడా ప్రముఖ నిర్ణయిస్తుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేసి లోకసభ సభ్యత్వం వుంచుకొన గలరని విశ్వసనీయవర్గాల నుంచి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ఈ విషయమై నిన్న ఇక్కడ చర్చలు జరిగాయి. తుదకు శ్రీ విశ్వనాథం అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించడం జరిగింది.

మితవాద కమ్యూనిస్టులు తమ అభ్యర్థిని ఆ స్థానానికి నిలబెడతారనికూడ తెలియవచ్చింది.

మార్చి రెండవ తేదీన ఒక బహిరంగ సభను ఏర్పాటు చేయడానికిప్రముఖ నిర్ణయించింది. ఆ సభలో శ్రీవిశ్వనాథం తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.

ఉపఎన్నికలో పోటీకి దిగుతున్నట్టు ప్రముఖ కూడా ఆ సభలోనే ప్రకటించగల దని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లో అయిదుగురు మతాధిపతుల నిర్బంధం

రాజకీయాలలో వారిజోక్యాన్ని నిరోధించే దృష్టితో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చర్య

కరాచీ, ఫిబ్రవరి 28 —

రాజకీయాలలో మతాధిపతుల జోక్యాన్ని నిరోధించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అయిదుగురు ఇస్లాం మతాధిపతులను నిర్బంధంలోకి తీసుకున్నది

రంజాన్ పండుగ సందర్భంలో ఇటీవల ఏర్పడిన గందరగోళం దృష్ట్యాను, పశ్చిమ పాకిస్తాన్‌లో ఏర్పడిన అహార సంక్షోభం దృష్ట్యాను దేశంలోని మారుమూల ప్రాంతాలలోని అయిదుగురు మతాధిపతులను రెండు మాసాలపాటు గృహనిర్బంధంలో వుంచవలసినదిగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఉత్తర్వులు జారీచేశారు.

మతవిరోధం చెలరేగ వ్యవహరించే ఈ ముల్లాలు, మౌల్వీలు, మౌలానాలపై ప్రభుత్వం ఇటీవల కఠినచర్య తీసుకోవడం ఇదే ప్రథమం కాకపోయినప్పటికీ ఈ మతాధిపతులను ప్రజలలో మంచి పలుకుబడి వున్నది.

ఈ మతాధిపతులు విద్యావంతులైనందువల్ల మతాన్ని గురించి పట్టణాలలోను, గ్రామాలలోను ఇస్లాం మతాన్ని గురించి ప్రచారం చేస్తూవుంటారు

పాకిస్తాన్ రక్షణ నిబంధనల కింద నిర్బంధించబడిన అయిదుగురు మతాధిపతులలోను మితవాద జమాత్-ఇ-ఇస్లాం నాయకుడు మౌలానా అబ్దుల్ మేలా మౌదూది ఒకరు

ఎన్నికల మొక్కులు, తిరుపతియాత్రలు

తిరుపతి, ఫిబ్రవరి 28 — ఎన్నికలలో గెలిచిన వారికో, వారిని గెలిపించిన వారికో తిరుపతి కళకళలాడుతున్నది. ఎన్నికలలో గెలిచి మరుపు చెల్లించుకుంటామని మొక్కుకున్నవారంతా తిరుపతికి తీర్థయాత్రగా తరలివస్తున్నారు. గెలిచిన వారే కాకుండా, తమ అభ్యర్థి గెలవాలని మొక్కుకున్నవారు కూడా యాత్రకు వస్తున్నారు.

ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం

ప్రధాని ఇందిరకు కీన్యా అధ్యక్షుని అభినందనలు

నైరోబీ, ఫిబ్రవరి 27 — జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు విజయం సాధించినందుకు అభినందనలు తెలుపుతూ కీన్యా అధ్యక్షుడు కెన్యాటా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి నిన్న కేబుల్ పంపారు.

"జనరల్ ఎన్నికలలో మీ నాయకత్వాన భారత జాతీయ కాంగ్రెసుకు అఖండ విజయం లభించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను కీన్యా ప్రజల తరఫున, కీన్యా ప్రభుత్వం తరఫున మీకు అభినందనలు తెలియజేస్తున్నాను, మన రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు మున్ముందు కూడా కొనసాగాలని నేను ఆకాంక్షిస్తున్నాను" అని ప్రెసిడెంట్ కెన్యాటా పేర్కొన్నారు.

మంత్రివర్గాల నిర్మాణ కృషి

(1 వ పేజీ తరువాయి)

ఈ ఏడు పార్టీల నాయకుల సమావేశంలో గత రాత్రి మంత్రివర్గ సభ్యుల సంఖ్య పద మూడు ఉండాలని నిర్ణయించబడింది.

కొత్త అసెంబ్లీ స్పీకర్ పదవిని ఎస్.ఎస్.పి. అభ్యర్థికి, డిప్యూటీ స్పీకర్ పదవిని ముస్లింలీగ్‌కు ఇస్తారు. మార్చి 6వ తేదీన కొత్త మంత్రివర్గం అధికారంలోకి వస్తుంది

ఇంకా మంత్రులుగా ఎవరెవరు ఉండాలో నిర్ణయంకాలేదు.

కొత్త మంత్రివర్గంలో శ్రీ సంజ్ఞాది పాటిల్, శ్రీమతి గౌరీదేవి (అతి.కమ్యూ), శ్రీ ఎం. గోవిందన్‌నాయర్ (అతి.కమ్యూ), శ్రీ టి.ఎ. థామస్ (మిత.కమ్యూ) సి.హెచ్. మహ్మద్ కోయా, కేరళలో ఏర్పడే మిశ్రమ మంత్రివర్గంలో ఒకప్పుడు ఎస్.ఎస్.పి. చేరకపోతే మంత్రుల సంఖ్య పెరగకుండా ఉండుండేది. ఎస్.ఎస్.పి. నాయకుడు కె. చంద్రశేఖరన్ తెలిపారు. ఎస్.ఎస్.పి. చేరకపోయినా లేనిది పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు రేపు, యెల్లుండి భోపాల్‌లో సమావేశమై నిర్ణయిస్తుంది. మంత్రివర్గంలో చేరకపోయినా తమపార్టీ ప్రభుత్వాన్ని బలపరచగలదని శ్రీ చంద్రశేఖరన్ తెలిపాడు.

స్వతంత్ర పార్టీ మద్దతు

కేరళలో అతివాద కమ్యూనిస్టు నాయకత్వంలో ఏర్పడే మంత్రివర్గాన్ని స్వతంత్ర పార్టీ బలపరచగలదని నిన్న ఎర్నాకులంలో సమావేశమైన కేరళ స్వతంత్రపార్టీ కార్యవర్గం ప్రకటించింది.

కొత్త ప్రభుత్వం ప్రజలను నిరుత్సాహపరచరాదని వారి సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించడానికి కృషిచేయాలని కూడా రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం కోరింది.

కేరళ శాసనసభకు ఎన్నికయిన అర్హులు ఇండిపెండెంట్లలో నల్గురు తమను ఈ ఎన్నికలలో బలపరచిన ఆయా శాసనసభ పార్టీలలో చేరిపోయారు.

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వం

శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నాయకత్వాన మార్చి రెండవ తేదీన ప్రమాణస్వీకారం

కలకత్తా, ఫిబ్రవరి 28 — పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటు కానున్న కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ మార్చి రెండవ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు.

సాధారణ పరిపాలనాశాఖ, హోం శాఖను ఆయన స్వీకరిస్తారు.

అతివాద కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఆర్థిక మంత్రిత్వశాఖను స్వీకరింప గలరని తెలియవచ్చింది.

డాక్టర్ పి.సి. ఘోష్‌కు ఆహార, ప్రజా నాయకాలు ఇవ్వబడగలనని తెలుస్తున్నది డాక్టర్ పి. సి. ఘోష్ ఇదివరకు పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ప్రభుత్వానికి ముఖ్య మంత్రిగా వున్నారు కూడా.

బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ నాయకత్వాన ఏర్పాటు కానున్న ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని ఇవ్వడానికి జాతీయ కాంగ్రెసు రాష్ట్ర శాఖ నిర్ణయించింది.

ఒరిస్సాలో స్వతంత్ర, జన కాంగ్రెస్‌ల మిశ్రమ ప్రభుత్వం

ఏర్పాటుకు ఇరుపక్షాల నాయకుల యత్నాలు

కటక్, ఫిబ్రవరి 28 — ఒరిస్సాలో స్వతంత్ర - జనకాంగ్రెసుల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడే సూచనలు కానవస్తున్నాయి. అసెంబ్లీలో 75 స్థానాలు సాధించిన స్వతంత్ర, జనసంఘం నాయకులు గవర్నరును కలుసుకొని ఒరిస్సాలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీని సాధించామని. మిశ్రమ ప్రభుత్వాన్నిసాధించగలమని తెలియజేశారు.

రాష్ట్రంలో ఇంకా ఒక నియోజకవర్గ ఫలితం తేలలేదు. ఆ నియోజకవర్గానికి నిలబడిన అభ్యర్థి చనిపోవడంలో అక్కడ ఎన్నికలు వాయిదా వేయడం జరిగింది.

ఇంతవరకు ప్రకటించిన 140 స్థానాలలో కాంగ్రెసు పార్టీకి 30 స్థానాలు మాత్రమే లభించాయి.

గవర్నర్‌కు లేఖ

జన కాంగ్రెస్, స్వతంత్ర పార్టీలు సమైక్యంగా అసెంబ్లీలో పూర్తి మెజారిటీని సాధించినట్టు గవర్నరుకు ఒక లేఖపంపాయి.

జన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పవిత్ర మోహన ప్రధాన, రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దియా ఆ పత్రంపై సంతకాలు చేశారు.

రెండుపార్టీలు కలిసి ఎన్నికల ఒప్పందం చేసుకున్నట్టు, రెండు పార్టీల మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించనున్నట్టు గవర్నరుకు తెలియజేశారు.

తాము చేసుకున్న ఒప్పందపత్రం 21 అంశాలు కలిగిన కార్యక్రమాన్ని గవర్నరుకు వారు పంపారు.

అంతకుముందుగా రెండుపార్టీల నాయకులు సమావేశమై చర్చలు జరిపారు. శ్రీ కె. పి. రెడ్డి శ్రీ సురేంద్ర పట్నాయక్‌లు ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఒరిస్సా జనకాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

ఒరిస్సా జన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్‌ను నిన్నరాత్రి ఎన్నుకొన్నారు.

కార్యదర్శిగా శ్రీ సురేంద్రనాథ్ పట్నాయక్ వీరిద్దరినీ శ్రీ మన్ మోహన్ ఉడులను ఎన్నుకొన్నారు.

15 మంది సభ్యులతో ఒరిస్సా మంత్రివర్గం

భువనేశ్వర్, ఫిబ్రవరి 28 — ఒరిస్సాలో స్వతంత్ర - జనకాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహించనున్న స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ తన మంత్రివర్గంలో పదిమంది మంత్రులు, అయిదుగురు ఉపమంత్రులు వుండగలరని చెప్పారు.

స్వతంత్ర లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నికయిన వెంటనే మూడ్రోజులూ తమపార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరయ్యేందుకు తాను ఈ సాయంత్రం మద్రాసు వెడుతున్నానని, మార్చి నాలుగవ తేదీన తిరిగి వాగలనని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

ఏడవ తేదీలోపుగా కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయగలదా అని ప్రశ్నించగా అంతకుముందే జరగవచ్చునని అయన సమాధానం చెప్పారు.

యు. పి. అసెంబ్లీలో 423 అసెంబ్లీ స్థానాల ఫలితాల ప్రకటన

కాంగ్రెసుపార్టీకి 198 సీట్లు

లక్నో, ఫిబ్రవరి 28 — ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చివరి ప్రకటించిన సీటు సంయుక్త సోషలిస్టు పార్టీకి లభించింది. మొత్తం 425 స్థానాలలోను 423 సీట్ల ఫలితాలను ప్రకటించారు. రెండు నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులు మరణించడంవల్ల ఎన్నికలు వాయిదా వేశారు. రాష్ట్ర శాసనసభలో పార్టీల బలాబలాలు: కాంగ్రెసు 198, జనసంఘం 97 ఎస్.ఎస్.పి. 44, కమ్యూనిస్టుపార్టీ 14, స్వతంత్ర 12, ప్రజా సోషలిస్టుపార్టీ 11, రిపబ్లికన్ 9, లెఫ్ట్ కమ్యూనిస్టుపార్టీ ఒకటి, ఇండిపెండెంట్స్ 97.

లోకసభకు శ్రీ ఎస్.ఎన్. ద్వివేది తిరిగి ఎన్నిక

కటక్, ఫిబ్రవరి 28 — లోకసభలో ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది ఒరిస్సాలోని కేంద్ర పారా నియోజకవర్గం నుంచి లోకసభకు తిరిగి ఎన్నికైనారు. ఆయన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సురేంద్ర మోహంతిని ఒక లక్ష పదికొండు వేల వోట్ల మెజారిటీతో వోడించారు.

ప్రజా సోషలిస్టు పార్టీకి చెందిన మరొక అభ్యర్థి శ్రీ శ్రీనివాస మిశ్రా కూడా కటక్ నియోజక వర్గం నుంచి లోకసభకు గెలుపొందారు.

మద్రాసు రాష్ట్రంలో జరిగిన హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంలో మధురగం, మరి 88 మందిపై మోపబడి విచారణలో వున్న కేసులను కోటిపేట్లూ ఫిబ్రవరి 27 వ తేదీన వెల్లూరు అడిషనల్ సెషన్ జడ్జి ఉత్తరువులు చేశారు.

యర్వల్ గ్రామ సర్పంచ్ ఇంటిపై 300 మంది దాడి

కర్రలతో మోది ఆయనను హత్యచేసిన సందర్భంగా ఏడుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 28 —

ఆల్వాల్ సమీపంలోని యర్వల్ గ్రామ సర్పంచ్ ముత్తస్వామి ఇంటిపై నిన్న ఉదయం 300 మంది దాడిచేసి, కర్రలతో మోది ఆయనను చంపివేసినట్టు తెలియవచ్చింది.

ఆ గుంపు కర్రలతోను, ఇతర ఆయుధాలతోను సర్పంచ్ ఇంటిపై దాడి చేసింది. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక వివాదాల కారణంగా సర్పంచ్ ఇంటిపై ఈ దాడి జరిగినట్టు తెలియవచ్చింది.

జనసంఘం విధానాలు

(1 వ పేజీ తరువాయి)

పార్టీలుకలుపుకోవడానికి ఈ విధానం ఉపకరిస్తుందని శ్రీ ఉపాధ్యాయ అభిప్రాయపడ్డారు.

జనసంఘం శాసనసభ విభాగం

జనసంఘం శాసనసభ విభాగం పార్టీ పర్యవేక్షణలో పార్టీ వ్యవస్థకు దాస్యత వహించి పని చేయగలదని శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ తెలిపారు. దీనికి అర్థం పార్టీ శాసన సభ విభాగం పైనుండిన వ్యవహారాలలో జోక్యం కల్గించుకుంటుందనికాదని పార్టీ విధానాలు నిర్ణయాలకు విరుద్ధంగా లెజిస్లేటర్ విభాగం వ్యవహరించే పక్షంలో సంతాయిష్ చెప్పమని లేక సరిదిద్దుకోవమని కోరేహక్కు పార్టీకి అధికారం ఉంటుందని ఆయన వివరించారు.

జనసంఘం ఏ రాష్ట్రాలలోనైనా ప్రభుత్వంలో చేరేపక్షంలో జనసంఘం పార్టీ విభాగం, ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.

జనసంఘానికి ఢిల్లీ కార్పొరేషన్ సహా స్థానాలలో 39 ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 103 స్థానాలలో 52 స్థానాలు వచ్చాయి. ఢిల్లీ కేంద్ర ప్రాంతం నుంచి కలు ఏడు లోకసభ స్థానాలలో అరిటిని జనసంఘం గెల్చింది దాదా.

కాంగ్రెసేతర జనసంఘం హెచ్చరిక

ఢిల్లీ లేక ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడకుండా అడ్డంకులు సృష్టించే పక్షంలోకాంగ్రెసుప్రజలు వచ్చే జనరల్ ఎన్నికలలన్నా ముందేతుడిసిపెట్టేయగలరని జనసంఘం నాయకులు శ్రీయుతులు బల్‌రాజ్‌మధోక్, అరుణ్ జఖారి వాజ్‌పాయ్ దీనదయాళ్ ఉపాధ్యాయ హెచ్చరించారు.

తమ పార్టీ అధ్వర్యంలో ఏర్పరచబడిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ నిన్న వీరు పై హెచ్చరిక చేశారు. ఈ సభకు శ్రీ హరి దయాళ్ దేవగన్ ఎం. పి. అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ పాలనకు సంక్రమించిన వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజా సహకారాన్ని శ్రీ మధోక్ కోరారు. ఈ ఇబ్బందులను అధిగమించడానికిజనసంఘంతోపాటు ప్రజలు కూడా కలిసి పని చేసి అనితర సమ్యలనరు. నిజాయితీగల పరిపాలనను ఏర్పరచడానికి తోడ్పడవలెనని ఆయన అన్నారు.

ప్రభుత్వంలో అసమర్థత, అవినీతి పుండరాదని కోరేముందు ప్రజలు తమలో ఏ దోషాలు ఏలోపాలు లేకుండా చేసుకోవాలని కాంగ్రెస్ ఏర్పరచిన తప్పుడు సంప్రదాయాలను భగ్నపరచాలని తాము ఎన్నుకొన్న ప్రతినిధులకు తమ యజమానుల ప్రవర్తనని ఇచ్చి గౌరవించాల్సిన అవసరం లేదని శ్రీ మధోక్ అన్నారు. ప్రజలు విలాసపు ఛాయలుమాని దీహోరోలోని మెజారిటీలకు సహాయం చేయాలని కోరారు.

ఢిల్లీకాక ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారాన్ని నిలుపుకోనే నీతిని కోల్పోయిందని మన దేశంలో ప్రజాస్వామ్యం ఏమవుతుందో అని ఆందోళన పడాల్సిన పని లేదని కాంగ్రెసుకు సవ్రమించిన ఈ పరాజయాలు మన దేశంలో ప్రజాస్వామ్యంపై నీళ్ళుగిలిందని వివిధ రాష్ట్రాలలో పలువురు పార్టీలు దేశానికి, రాజ్యాంగానికి విధేయంగా పుండిపరిపాలించవచ్చునని నిరూపించాయని శ్రీ మధోక్ అన్నారు.

మద్రాసు రాష్ట్రంలోని ప్రదేశ కమ్యూనిస్టు శిబిరంలో చేతకానిది ఖండించాల్సిన పని లేదని అది వారేయ పడమని దానిని ఖండించాలని అయన కోరారు.

కేంద్రంలో స్వల్ప మెజారిటీలో గెలుపొందిన కాంగ్రెసుకు కేంద్రం రాష్ట్రాల సంబంధాలను ప్రజాస్వామ్యం ఉత్తమ సంప్రదాయాలను అనుసరించి చక్కగా నిర్వహించవలసిన గురుతర బాధ్యతకలదని ముఖ్యంగా కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడే రాష్ట్రాలలో భారత అధ్యక్షులు ఆయా రాష్ట్రాల గవర్నర్‌లు పూర్వంకన్నా ఉదాత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ మైనారిటీలో ఉన్నా కొన్ని రాష్ట్రాలలో ఇండిపెండెంట్లను చేర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వాలనుఏర్పరచడానికిజరుగుతున్న ప్రయత్నాలు ఆయిన విమర్శించారు. ఇటీ ప్రయత్నాలు రాష్ట్రం గవర్నర్లు ప్రోత్సాహమిస్తే వారు ప్రజల తీర్పును గౌరవించడంలేదని భావి అనుకోవలసిన్నారు.

ఒరిస్సా మాజీ మంత్రులపై అవినీతి ఆరోపణలను విచారించడానికి కొత్త ప్రభుత్వం కమీషన్‌ను నియమించగలదని ఒరిస్సా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ 26 వ తేదీన భువనేశ్వర్‌లో పేర్కొన్నారు.

"వామపక్షాలతో పొత్తు ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో అవసరం" — శ్రీ కె. డి. మాలవ్యా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 —

ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు, సంయుక్త సోషలిస్టుల వంటి వామపక్షాలతో రాజకీయ పొత్తును ఏర్పరచుకోవాలని కేంద్రప్రభుత్వ మాజీ మంత్రి శ్రీ కె డి మాలవ్యా ఒక సూచన చేశారు.

సామ్యవాదం స్థాపించుటంగాక ఈ పక్షం సహకారాన్ని కోరడానికి కాంగ్రెసు కారణం కలిగించిందని, వీటిలో అనించే సహకారం కేవలం నిర్దిష్ట కార్యక్రమాన్ని అమలుపరచడానికి ఉద్దేశించబడినదేనని సిద్ధాంతాలకు విధానాలకు సంబంధించివుండబోదని శ్రీ మాలవ్యా ఒక పత్రికా ప్రకటనలో సూచించారు.

అతివాద, మితవాద వ్యవస్థల మధ్య మధ్యేమార్గాన్ని అనుసరిస్తున్నానని చెప్పే కాంగ్రెసు తన కర్తవ్యాన్ని సరిగా నిర్వర్తించలేక పోతున్నదని శ్రీ మాలవ్యా అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ సామ్యవాద వ్యవస్థ నిర్మాణాన్ని గురించి చెప్పుకున్న ప్

క్రీడాభిరామం

డిస్కస్‌త్రో పందెంలో కొత్తరికార్డు స్థాపన

ప్రవీణ్‌కుమార్ సాధించిన మరొక విజయం

సంగ్రూర్, ఫిబ్రవరి 28—

ఇక్కడ నిన్న మధ్యాహ్నం ప్రారంభమైన అయిదవ అఖిలభారత ఎథిలెటిక్ పోటీలలో, యూనివర్సిటీల జట్టుకు చెందిన ప్రవీణ్ కుమార్ డిస్కస్ త్రోలో సరికొత్త రికార్డును స్థాపించాడు.

లోగడ తాను స్థాపించిన అసియన్ రికార్డునే ఈ సారి ప్రవీణ్‌కుమార్ అధిమించాడు.

డిస్కస్‌ను ప్రవీణ్‌కుమార్ 50.70 మీటర్ల దూరం విసిరాడు. బాంగ్‌కాక్‌లో జరిగిన పోటీలలో ప్రవీణ్‌కుమార్ డిస్కస్‌ను 49.62 మీటర్ల దూరం మాత్రమే విసరగలిగాడు.

డిస్కస్‌త్రో పందెంలో సర్వీసెస్‌కు చెందిన ఉజాగర్‌సింగ్‌ద్వితీయునిగాను, నసీబ్ సింగ్ తృతీయునిగాను వచ్చారు.

50 కిలో మీటర్ల నడక పందెంలో సర్వీసెస్‌ను చెందిన కిషన్‌సింగ్ గెలుపొందాడు. 50 కిలోమీటర్ల దూరాన్ని కిషన్‌సింగ్ 37 నిమిషాల 33.6 సెకండ్ల కాలంలో అధిగమించాడు.

ఈ పోటీలో సర్వీసెస్‌కు చెందిన బల్వంత్ సింగ్‌కు రెండవ స్థానం. పంజాబ్‌కు చెందిన బలదేవ్ సింగ్‌కు మూడవ స్థానం లభించింది.

వార్‌హీరో స్టేడియంలో ఏర్పాటు చేయబడిన ఈ పోటీలను జండి మహోజా ప్రారంభించారు.

మొత్తం 250 మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు.

నేటితో ఈ పోటీలు సమాప్తమౌతాయి.

అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఇండియా జట్టు

కలకత్తా, ఫిబ్రవరి 28— అల్మాటా (రష్యా)లో ఏప్రిల్ 22 నుంచి 23వ తేదీ వరకు జరుగనున్న అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలలో పాల్గొనే నిమిత్తం అయిదుగురు సభ్యులగల భారతీయ బాక్సింగ్ జట్టును ఎన్నిక చేసినట్లు ఇండియన్ అమెచ్యూర్ బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ అశోక భట్టాచార్య ప్రకటించాడు.

ఎన్నిక చేయబడిన జట్టులోని సభ్యుల వివరాలు:

సి. నారాయణన్ (ఫ్లైయివెయిట్), హెచ్. డి. స్వామి (బాంటమ్) ఎస్. భోస్లే (వెల్టర్), బావాసింగ్.

తంతితపాలాశాఖ

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలలో ఒకే మండలంగా ఏర్పాటుచేయబడిన రాజమండ్రి ఇంజనీరింగు డివిజన్ తంతితపాలా శాఖవారలకు, చిన్నచిన్న పనులు వార్షిక వరమ్ము క్రింద చేయడానికై రాష్ట్ర విడ్యుత్తు డి., సివిల్ డబ్ల్యు.డి., ఆర్&బి, పి.&టి సివిల్‌వింగ్, టెలిఫోన్ లోకల్ ఎడి, స్థానిక (పంచాయితీలాడ్)/ ఎం.ఇ.ఎస్., పి&టి శాఖచే ఎప్రూవ్ చేయబడిన కాంట్రాక్టర్లనుంచి 11-4-67 వ తేదీ సాయంత్రం మూడు గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

కాంటా పరీక్షలు ఎన్నిగుంటాలో టెండరు ఫారాలను, వ్యక్తిగతంగా కావిలేదా ఎం.డి. ద్వారాకాని ప్రతి ఫారానికి మూడు రూపాయలు (తిరిగి చెల్లింపబడదు) చెల్లించి డివిజనల్ ఇంజనీరు, టెలిగ్రాఫ్, రాజమండ్రి నుంచి 1-3-67 నుంచి 25-3-67 వరకు కార్యాలయం పనిచేసే రోజులయినా సరే పొందవచ్చును. 11—4—67 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు టెండర్లు తెరవబడును. DA-6(612)/66.

రేవల్లె మున్సిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద వుదహరించిన వస్తువులను 1967-68 సంవత్సరములో రేవల్లె మున్సిపాలిటీకి సప్లయి చేయుటకు మరియు అచ్చునులను నిర్వహించుటకు, చెత్త బండ్లను సప్లయి చేయుటకు మున్సిపల్ కార్యదర్శిగా చేగాని, వారిచే అధికారము పొందినవారిచే గాని 8-3-67 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరులోవున్న టెండరుదారు ఎదుట వానిని విప్పి పరిశీలింపబడును. టెండర్లు దాఖలు చేయదలచినవారు రు. 1/- చెల్లించి టెండరు ఫారము రసీదు పొంది, క్రింద చూపిన విధముగా ధరావత్తులను చెల్లించి మాత్రమే దాఖలు చేయవలసియుండును.

		డిపాజిట్టు
1.	పట్టణపరిధి, తెల్లకాగితములు సరఫరా సప్లయి చేయుట	రు. 100/-
2.	అచ్చు మరియు బైండింగ్ పని నిర్వహించుట	25/-
3.	కిరోసినాయిల్ సప్లయి చేయుట	50/-
4.	కిరోసిన్ దీపములకు వలసిన సామాగ్రి సప్లయి చేయుట	25/-
5.	డీజిల్ అయిలు సప్లయి చేయుట	50/-
6.	జంతువులు వాహనములకు బిళ్ళలు సప్లయి చేయుట	10/-
7.	కన్సర్వెన్సీ సామాగ్రి "	50/-
8.	చెత్తబండ్లు సప్లయి చేయుట	50/-
9.	మలేరియా క్రిమి సంహారక ఔషధము	25/-
10.	టీకాలు వేయుటకు పుపకరించు సామాగ్రి	5/-

కె. హనుమంతరావు,
కార్యదర్శి.

ఒకేసారి రెండు సభలకు గెలిచిన ప్రముఖులు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 — ఆంధ్రప్రదేశ్‌లో మొన్నటి ఎన్నికలలో ఒకే సమయంలో లోకసభకు, అసెంబ్లీకి కూడా పోటీ చేసినవారు ఎనిమిది మంది వున్నారు. వీరిలో లోకసభకు, అసెంబ్లీకి ఎన్నికైనవారు ఇద్దరే.

రెండు సభలకు పోటీ చేసిన వారిలో ముగ్గురు అసెంబ్లీకి మాత్రమే ఎన్నికైనారు. మిగిలిన ముగ్గురు ఏ సభకు ఎన్నిక కాలేదు.

లోకసభతోపాటు అసెంబ్లీకి కూడా ఎన్నికైనవారు ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న. శ్రీ విశ్వనాథం విశాఖపట్టణం లోకసభ, విశాఖపట్టణం అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎన్నికైనారు. శ్రీ లచ్చన్న శ్రీకాకుళం లోకసభ నియోజకవర్గంలోను, సోంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోను ఎన్నికైనారు.

శ్రీకాకుళం జిల్లా: స్వతంత్రపార్టీ కంచుకోట

పెక్కలి, ఫిబ్రవరి 28—

శ్రీకాకుళం జిల్లా తనకు పెట్టనికోట అని స్వతంత్ర పార్టీ ఈ సారి జనరల్ ఎన్నికలలో మరొకసారి నిరూపించింది. జిల్లాలోని మూడు లోకసభ స్థానాలలోను రెండింటిని, పందొమ్మిది అసెంబ్లీ సీట్లలోను పదింటిని ఈ పార్టీ గెలుచుకున్నది.

ఈ పార్టీ బలపరచిన ఒక ఇండిపెండెంట్ కూడా విజయం పొందాడు.

మొన్న పెక్కలిలో జరిగిన ఒక సభలో శ్రీ లచ్చన్న ప్రసంగిస్తూ, వలసధార ప్రాజెక్టు నిర్మాణానికి తమ పార్టీ కాయశక్తులా కృషి చేయగలదని చెప్పారు.

శ్రీ లచ్చన్న అసెంబ్లీ స్థానంతోపాటు శ్రీకాకుళం లోకసభ సీటును కూడా గెలుచుకున్నారు. అందువల్ల ఆయన ఈ రెండు స్థానాలలో ఏదో ఒకదాన్నే వుంచుకోవాలి. ఈవిషయం మార్చి 1వ తేదీన మద్రాసులో జరిగే తమ పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని శ్రీ లచ్చన్న చెప్పారు.

శ్రీ లచ్చన్న అసెంబ్లీ సీటును వుంచుకుని, లోకసభ స్థానానికి రాజీనామా చేయగలరని, తత్ఫలితంగా ఏర్పడే ఉపఎన్నికలో స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా నిలబడగలరని భావించబడుతున్నది.

గెలిచిన స్వతంత్ర పార్టీ అభ్యర్థులకు శ్రీకాకుళం, పెక్కలి మొదలైనచోట్ల పన్మానాలు జరిగాయి.

స్వతంత్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గం

మార్చి 5న విజయవాడలో సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 28—స్వతంత్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇక్కడ మార్చి అయిదవ తేదీన జరుగుతుందని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న నిన్న ప్రకటించారు.

లెజిస్లేచర్ స్వతంత్ర పార్టీ సమావేశం కూడా అదే రోజున జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఎన్నికల తర్వాత పరిస్థితిని గురించి సమావేశంలో పరిశీలిస్తారని తెలుస్తున్నది.

"పికెటింగ్ కొనసాగితే హోటల్స్ మూసివేయాలి"

జంటనగరాలలోని హోటల్ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఖ్యాని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 28

ధరలు తగ్గించాలని హోటల్స్‌ముందు పికెటింగ్ జరపడాన్ని విద్యార్థులు వెంటనే ఆపివేయని పక్షంలో హోటల్స్‌ను మూసివేయగలమని జంటనగరాలలోని హోటల్ యజమానులు ప్రకటించారు.

హోటళ్ళలో ధరలు విపరీతంగా పెరిగాయని, అందువల్ల రేట్లను జనవరి నాటికి వున్న స్థాయికి తగ్గించాలని కోరుతూ కాలేజి విద్యార్థులు హోటళ్ళముందు గత 15 రోజుల నుంచి పికిటింగ్ చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

హోటల్ యజమానుల సంఘం అధ్యక్షుని ప్రకటన

తమకు లభించే వస్తువులను ప్రభుత్వం తక్కువరేట్లకు లభ్యంచేస్తేనే తప్ప హోటళ్ళలో రేట్లనుతగ్గించడం సాధ్యంకాదని జంటనగరాలలోని హోటల్‌యజమానుల సంఘం అధ్యక్షుని శ్రీ రుస్తుం ఖ్యాని నిష్కర్షగా ప్రకటించారు.

పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ, సేల్స్‌టాక్స్, ఇతర పన్నులవల్ల హోటల్ యజమానులు ఇప్పటికే బాగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలు పెరగడం వల్లనే హోటల్స్‌లోకూడా రేట్లు హెచ్చింపవలసి వచ్చింది. ధరలను అదుపులో వుంచవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన ఆరోపించారు.

హోటల్ యజమానులు 25 శాతం రేట్లను హెచ్చించిన విషయం వాస్తవమేనని ఆయన అంగీకరించారు.

హోటల్ యజమానులు పొందే 30శాతం లాభాలలో 25 శాతం హోటల్ నిర్వహణ ఖర్చులకు సరిపోగలదని అన్నారు. ఇన్‌కంటాక్సు అధికారులకు సమర్పించిన అకౌంట్లలో ఈ విషయం విదితం చేయబడినదని ఆయన చెప్పారు.

హోటల్స్‌లో వడ్డించే పదార్థాల సంఖ్యను తగ్గించడం ద్వారా ధరల పెరుగుదలను అరికట్టడానికి తాము ప్రయత్నించామని, అయినప్పటికి రేట్లను పెంచడం అనివార్యమైనదని ఆయన తెలియజేశారు.

ధరల పెరుగుదల విషయమై ప్రభుత్వం మౌనవైఖరిని అవలంబించే పక్షంలో హోటల్ యజమానులు తమ హోటల్స్‌ను మూసివేయడం కంటే గత్యంతరం లేదని చెప్పారు.

స్వలాభాన్ని ఆశించిన కొన్ని పార్టీల ప్రేరణ వల్ల విద్యార్థులు హోటల్స్‌లో ధరల పెరుగుదల నిరోధానికి ఆందోళన చేస్తున్నారని శ్రీ ఖ్యాని ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా డి. ఎం. కె. పార్టీ

స్థాపనకు బందరులో సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 28 — మొన్న జరిగిన జనరల్ ఎన్నికలలో మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వం స్థాపనకు ఎన్నికయిన ద్రవిడ మున్నేత్ర కజగం పార్టీని ఆంధ్రప్రదేశ్‌లో కూడా స్థాపించడానికి సన్నాహాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ప్రథమంగా ప్రయోగాత్మక దృష్టిలో బందరులో దానిని స్థాపించి, రాష్ట్రస్థాయిలో విస్తృతపరచడానికి ఇక్కడ కృషి జరుగుతున్నది. డి. ఎం. కె. నాయకులు కోర్కెపై ఇక్కడి నుంచి శ్రీ ఆర్. కె. మాధవ్ మరికొంతమంది మద్రాసువెళ్ళినారు. డి. ఎం. కె. ఆశయాలను అవగాహనంచేసికొనివారు తిరిగివచ్చి బందరులో త్వరలోనే జరుగనున్న మునిసిపల్ ఎన్నికలలో డి. ఎం. కె. పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టనున్నారు.

కాగా, డి. ఎం. కె. పార్టీ ఆశయాలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, జాతీయతకు, సంస్కృతికి భిన్నంగా వుంటే మాత్రం ఆ పార్టీని ఇక్కడి స్థాపించే సమస్య వుండదని కూడా తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు వలసివచ్చిన తమిళులలో కొందరు డి. ఎం. కె. అభిమానులు వున్నారు. విజయవాడ వంటి కొన్ని పట్టణాలలో ఆ పార్టీ జండాలు ఎగురుతున్నాయి. వాల్ పోస్టర్లు కనిపించాయి.

చిత్తూరు జిల్లాలో దాని ప్రభావం కొంత వున్నట్టు కూడా తెలుస్తున్నది.

నూజివీడు, ఫిబ్రవరి 28—మొన్న ఇక్కడ కొత్త సినిమా హాలుకు రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు శంకుస్థాపన చేశారు. గ్రామం మధ్యలో గల రేలు ప్రోల్ ఎస్టేటు ఆవరణంలో అతిత్వరలోనే ఆధునిక పద్ధతులలో దీనిని నిర్మిస్తారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎలమర్రు రాజా అధ్యక్షత వహించారు.

ఆకాశవాణి

గురువారం, మార్చి 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

6-00 వందేమాతరం, సుప్రభాతం. 6-10 భక్తిరంజని, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 జపారుధరలు. 6-55 విరామ సంగీతం. 7-00 తెలుగులో వార్తలు, 7-15 దాలిపర్తి విచ్చుహరి: నాదస్వరం. 7-30 సంస్కృత పాఠము. 7-45 సంస్కృత శిక్షణ, 8-30 ఎ. వి. ఎస్. కృష్ణారావు, మా॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 దాలిపర్తి విచ్చుహరి: నాదస్వరం. 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వాద్యబృందం, 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 పంటసీమలు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 దీక్ష. 7-30 చతురంగం. 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీల్. 8-40 చిత్ర తరంగిణి, 9-20 విరామ సంగీతం. 10-00 ఎ. వి.ఎస్. కృష్ణారావు, 10-35 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తి రంజని, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు. 7-15 విజయవాడ వలె, 7-45 సుగం సంగీత్, 8-30 విజయవాడ వలె, మా॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1.00 శ్రీలకు, 1-40 చిత్రపథ్ సే, 1-50 తెలుగులో వార్తలు, 2-00 లలిత సంగీతం, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి, 5-50 రాజవిహార్. 6-05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. 6-30 వ్యావసాయిక విషయాలు. 7-00 తెలుగులో వార్తలు, 7-15 దీక్ష. 7-30 చతురంగం, 7-45 రాగం, తానం, పల్లవి, 10-40 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి

49.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, మా॥ 11.45 హైదరాబాద్ వలె, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 టి. ఎస్, చంద్రశేఖరన్: వేణువు. 2-20 హైదరాబాద్ ఎ వలె, సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు. 7-15 హైదరాబాద్ ఎ వలె. 9-20 విరామ సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 కె. పుష్ప, 10-30 హైదరాబాద్ ఎ వలె. 10-40 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥6-00 వందేమాతరం. మంగళగానం. 6.40 జపారుధరలు. 6.45 సంగీత సృతం, 7.35 రాగం, తానం, పల్లవి, 8-20 టి. ఇ. విజయలక్ష్మి. 8-45 గీతమంజరి. 9-15 సరోజా సౌందరరాజన్. 9-45 బన్నీరు తిరుమురై. మా॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1-00 టి. ఇ. విజయలక్ష్మి. 1-30 వాద్యగోష్ఠి. 1-45 చిత్రగానం. సా॥ 5-30 సంగీత మంజరి. 6-00 విరామ సంగీతం. 6-20 చిత్రగానం. 6-45 సరోజా సౌందర రాజన్, 7-30 వ్యవసాయదారులకు. 8-00 టి. వి. రత్నం, 9-30 చిత్తూర్ జి. వెంకటేశన్. 10-30 చిత్రగానం. 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్—బి

211.1 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-00 మద్రాస్ ఎ వలె. 6-45 వాద్య సంగీతం, 7-00 తెలుగులోవార్తలు. 7-15 సంగీత మంజరి. 7-30 మద్రాసు ఎ వలె, మా॥ 11-45 మద్రాసు ఎ వలె. 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-05 మద్రాస్ ఎ వలె 6-20 స్థానిక ప్రకటనలు, 6-45 మద్రాసు ఎ వలె, 7-00 తెలుగులోవార్తలు. 7-15 వాద్య సంగీతం. 8-15 అంజలి. 9-20 విరామ సంగీతం. 10-00 మద్రాస్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

పల్లెలు-బస్తీలు

మాడుగుల: ఆంధ్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్సు కార్పొరేషన్ ఎంప్లాయీస్ అసోసియేషను కన్వీనరు శ్రీ ఎం. రామారావు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మంజిల్లాలలో పని చేస్తున్నకార్పొరేషన్ ఉద్యోగుల ఇబ్బందులు తెలుసుకుని ప్రభుత్వానికి తెలియచేయడానికి త్వరలో పర్యటిస్తారని తెలుస్తున్నది.

విజయవాడ మున్న ఇక్కడ జన సంఘం కార్యాలయంలో శ్రీ బాయన అప్పారావు అధ్యక్షతన శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవం జరిగినది. శ్రీ పొట్టూరి కనకారావు, శ్రీ వాళం సుబ్బారావు ఉపన్యసించారు. శ్రీ రామందుల కొండలరావు వందనసమర్పణతో సమావేశం ముగిసినది.

భీమవరం: సుమారు మూడు నెలల నుంచి రాజమండ్రికి చెందిన ఉపన్యాస సార్వభౌమ శ్రీ పురాణపండ రామమూర్తి శ్రీ సోమేశ్వర జనార్దన స్వామి వార్ల ఆలయంలో శ్రీ మద్రామాయణాన్ని ఉపన్యాస పూర్వకంగా చెప్పారు. మొన్న ఉపన్యాసాలను పరిసమాప్తి కావించిన సందర్భంగా శ్రీ నండూరి గున్నేశ్వరరావు దంపతులు శాస్త్రోక్తంగా మహాసామ్రాజ్య పట్టాభిషేకం జరిపారు. శ్రీరామమూర్తి పట్టాభిషేకం ఉత్కృష్టత, రామరాజ్యం వైభవాలను వివరీకరించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంచారు. మధ్యాహ్నం సుమారు మూడు వేల మంది పేద ప్రజలకు కార్యకర్తలు అన్నదానం కావించారు.

ఎం. ఆర్. రాధపై ఛార్జిషీట్ దాఖలు

మద్రాసు, ఫిబ్రవరి 28—మద్రాసు ఫిలిం నటుడు ఎం. ఆర్. రాధపై పోలీసులు నిన్న సైదాపేట సబ్-మేజిస్ట్రేట్ కోర్టులో నేరారోపణ పత్రాన్ని దాఖలు చేశారు.

1967 జనవరి 12వ తేదీన మరొక ఫిలిం నటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను హత్యచేయడానికి ప్రయత్నించి, ఆత్మహత్య చేసికొనడానికి యత్నించినట్టు ఎం. ఆర్ రాధపై నేరం మోపారు.

ఆయుధాల దట్టంకింద తగు లైసెన్సు లేకుండా ఒకరి రివాల్వర్‌ను కలిగివున్నట్టు కూడా రాధపై నేరాన్ని ఆరోపించారు.

పశువుల, కోళ్ళ ప్రదర్శన

విజయవాడలో మార్చి 15 నుంచి 22వ తేదీ వరకు

విజయవాడ, ఫిబ్రవరి 28— అఖిలభారత పశువుల, కోళ్ళప్రదర్శన జరగనున్న సందర్భంలో నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశానికి కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ పి. థాన్సన్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి పెక్కు మంది హాజరయ్యారు. ప్రముఖ పశుపోషకులు శ్రీయుతులు పర్వతనేని వెంకటరత్నం, వల్లభనేని రంగయ్య, ఎర్నేని వెంకటేశ్వరరావు, ఎల్. వి.బి. చౌదరి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విజయవాడ ఇంటిన్సివ్‌కాటిల్ డెవలప్‌మెంటు బ్లాక్ డిప్యూటి డైరెక్టర్ శ్రీ పి. రంగారెడ్డి, హైదరాబాద్ పశుగణాభివృద్ధి శాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ డి. సంజీవరెడ్డి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

1967 మార్చి 15వ తేదీ నుంచి 22వ తేదీవరకు విజయవాడ మునిసిపల్ స్టేడియం గ్రౌండ్స్‌లో పశువుల, కోళ్ళ ప్రదర్శన నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. విజయవాడ వద్ద అఖిలభారత పశువుల, కోళ్ళ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నందుకు భారతీయ వ్యవసాయ పరిశోధక మండలికి ఈ సంఘం కృతజ్ఞతలు తెలిపింది.

ఫిబ్రవరి 24 వ తేదీన భింద్ జిల్లాలోని మిహోనా గ్రామంలో వున్న దోపిడీ దొంగల ముఠాపై మధ్యప్రదేశ్ పోలీసులు దాడి చేసి, నల్గురిని వధించి, అపహృతుడైన ఒక బాలుని కాపాడినట్టు భోపాల్ వార్త.

రండి విసండి ఆశీర్వాదము పొందండి

విశ్వాస ప్రార్థనము విని చూడండి.

పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు

గుణదల — విజయవాడ 5

(గతములో ఏలూరునందు జరిగిన జనరల్ కన్వెన్షను)

1967 మార్చి 1 నుండి 5 వ తేదీవరకు

యోహాను, బైబిలు కళాశాల ప్రర్యన పెయబడిన పిండితో అమెరికా, ఆఫ్రికానుండి, ఉపన్యాసకులు పాస్టర్ ఎల్. పెన్నింగ్సు; పాస్టరు హెరాల్డు మార్టిన్; పాస్టర్ చార్లస్; బిజ్జు. దాసగారు, పాస్టర్ వ్యానోస్; పాస్టర్ సి. యం. శివగారు; నటరాజ ఓ. మెరిడియార్‌గారు, తదితరులు.

రోగులకు స్వస్థత ప్రార్థనలు చేయబడును.

రక్షణ — స్వస్థత — విడుదల

పూర్తి వివరములకు: డాక్టర్ పి. యం. సామ్యేలు, డి. డి

మూచవరం — విజయవాడ — 4



కాలమే ధనము కాని పంటలు నిజమైన ధనము

తెగుళ్ళను దూరంగా ఉంచుటకు సులభమార్గము
మీ సస్య సంరక్షణకు ఎఐయమ్‌కో
ఎండ్రిన్, సచ్‌మార్ మరియు
డిగ్‌మార్ ఉపయోగించండి

భారతదేశంలో తయారుచేయబడు...

AIMCO

ALL INDIA MEDICAL CORPN,
OFFICE: MULJIJETHA BUILDING,
185, PRINCESS ST., BOMBAY - 2. TEL. 39390



కొత్త ఫ్లిప్రా టివియస్ రిట్రెడా?

ఏమో యజమానికే తెలియాలి

మీవంటి వివక్షణగల కారు యజమాన్లు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుకారు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తయి; అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లోకల్లా పెద్దది.
సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)
శాఖలు: బెంగళూరు - కోయంబత్తూరు - మద్రాసు - పుదుక్కోట్టై - విశాఖపట్నం - తిరువన్నామలై.

శబరినదిపై చింతూరువద్ద రోడ్డు-వంతెన నిర్మాణం

మార్చి నెలలో శంకుస్థాపన జరిగే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 28 — గోదావరికి ఉపనది అగు శబరినదిపై చింతూరు వద్ద నిర్మింపబడే రోడ్డు వంతెనకు మార్చినెలలో శంకుస్థాపన జరుగుతుంది

ఈ వంతెన నిర్మాణానికి మొత్తం 40 లక్షలు ఖర్చు కాగలదు. నిర్మాణం రెండు సంవత్సరాలకు పూర్తి అవుతుంది.

ఈ రోడ్డు వంతెన నిర్మాణంవల్ల రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సీలేరు ప్రాజెక్టుకు సరాసరి రాకపోకల సౌకర్యం ఏర్పడుతుంది. ఇంతకుముందు సీలేరు ప్రాజెక్టు నుంచి హైదరాబాదు వెళ్ళడానికి 405 మైళ్ళు ప్రయాణం చేయవలసివచ్చేది. ఈ రోడ్డు వంతెన నిర్మాణంతో ఈదూరం 260 మైళ్ళకు తగ్గుతుంది. తూర్పుతీరంలోని కాకినాడ రేవునుంచి పశ్చిమ తీరంలోని బొంబాయి రేవుకు విద్యుంచ సంకల్పించిన జాతీయ రహదారిని కూడా ఈవంతెన కలుపుతుంది.

భక్తప్రహ్లాదచిత్రానికి అభినందనలు

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌చే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 — మార్చి 19వ తేదీన న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్ వద్ద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ప్రదర్శనలో ఎ.వి.ఎం. ప్రొడక్షన్స్‌వారి భక్తప్రహ్లాద (తెలుగు) చిత్రాన్ని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చూచి, దాని నైతిక విలువలకు అభినందనలు తెలిపారు.

అధ్యక్షురాలు రోజా రమణిని దీవించి, భక్తప్రహ్లాదునిగా ఆమె పటనా చాతుర్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

పంచాయతీల సిబ్బందికి జీతాలు

పెంచవలెనని పశ్చిమ గోదావరి జిల్లా సంఘం విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 28 — పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీ ఉద్యోగుల సభ మొన్న ఇక్కడ జరిగింది. శ్రీ చిర్రావూరు నాగభూషణశాస్త్రియలు సభను ప్రారంభించారు. జిల్లా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. సూర్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్ విఠల్ స్వాగతం పలికారు.

సభలో పంచాయతీ ఉద్యోగుల జీతాలు, పర్వీసు నిబంధనల గురించి తీర్మానాలు కావించారు. పంచాయతీ రాజ్య విధానానికి మూలక దాలయిన గ్రామ పంచాయతీల నిర్వహణంలో ప్రధాన పాత్ర వహిస్తున్న పంచాయతీ ఉద్యోగుల జీతాలను పెంచవలసిన అవసరంగురించి ప్రభుత్వానికి, పేషిమిషన్‌కు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించవలెనని వీరు నిర్ణయించారు.

ఈ కింది నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ ఎన్. సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ వి. లక్ష్మీనారాయణ, కార్యదర్శి: శ్రీ పి. నారాయణరావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ కె. జి. కె. ఆచారి, కోశాధికారి: శ్రీ వై. వి. లక్ష్మీనరసింహం.

చెల్లూరు పంచాయతీలో నూరుపాళ్ళు పన్నుల వసూలు

రామచంద్రపురం, ఫిబ్రవరి 28 — తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా చెల్లూరు పంచాయతీకి 1966-67 కు రావలిసిన పన్నులు అన్నీ పూర్తిగా ఫిబ్రవరి 24 వ తేదీ నాటికే ఏవిధమయిన జప్తులు, వారంటులు లేకుండా పంచాయతీ సిబ్బంది, సర్పంచి శ్రీ నూనె వీరరాజు ఇతరసభ్యులు సహకారంతో వసూలు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ సర్లం రామచంద్రరావు తెలియజేశారు.

పాలకత్తీనేరానికి గుడివాడలో ముగ్గురికి జరిమానాలు

గుడివాడ, ఫిబ్రవరి 28 — స్థానిక జూడిషియల్ మజిస్ట్రేటు శ్రీ జుడాన్ సాహెబ్ పట్టణంలో కత్తి పాలను అమ్మిన నేరానికి మాగంటి సీతారామయ్య, కాయల అమ్మయ్య, గొర్ల రామపులకు ఒక్కొక్కరికి ఆరు నెలలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. శ్రీ సి. ఈశ్వరరావు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

పాఠశాల వార్షికోత్సవం

ఆంధ్రపేట, ఫిబ్రవరి 28 — ఇక్కడి పట్టు వీరన్న, వీరక వాగయ్య హైస్కూలు పంచమ వార్షికోత్సవం మార్చి నాలుగవ తేదీన శ్రీ జె. శివరామప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరక వెంకయ్య తెలియజేశారు.

రచయితకు సన్మానం

బందరు, ఫిబ్రవరి 28 — స్థానిక నోబుల్ ట్రయినింగు స్కూలు విద్యార్థుల సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన నాటక, నవల రచయిత శ్రీ కడియాల చంద్రశేఖరరావును మార్చి నాలుగవ తేదీ సాయంత్రం నోబుల్ కళాశాలలో రాజ్య సభ సభ్యులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు అధ్యక్షతన సన్మానం జరుగుతుంది. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. పద్మధరరావు శ్రీ చంద్రశేఖరరావు వ్రాసిన గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు.

షాహజహాన్‌పూరు నియోజకవర్గం నుంచి శ్రీ పి. కె. ఖన్నా లోకసభకు ఎన్నికైనట్లు లోన్నే వార్త.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada 2. Editor Narla Venkateswara Rao.

చీరాలలో శ్రీ ప్రగడ కోటయ్యకు సన్మానం

శాసనసభకు ఎన్నికైన సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి 28 — మొన్నటి ఎన్నికలలో చీరాల నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ ప్రగడ కోటయ్య విజయాన్ని సాధించిన సందర్భంగా మొన్న ఆయనను ఊరేగించారు. ఊరేగింపు విడవ శ్రీ అచ్యుతవి హాను మంతరావు అధ్యక్షతన గడియారం స్థంభం వద్ద బహిరంగసభ జరిగినది. శాసనమండలి సభ్యులు శ్రీ అక్కరి కోటయ్య సభను ప్రారంభించారు. సభలో శ్రీయుతులు బి. పి. ఆర్. విఠల్, ఆరికాటి పాపకాలు, ద్రాక్షారం యల్లెట్టి ప్రసంగించారు.

మరునాడు చీరాల కమ్యూనర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ వారు శ్రీ జి. కోటయ్య అధ్యక్షతన శ్రీ ప్రగడ కోటయ్యకు ఘనమైన సన్మానం చేశారు. శ్రీయుతులు అన్నదాత నాగేంద్రుడు, పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం, ముప్పె వెంకటేశ్వర్లు, బిట్రా రాఘవయ్య, పేర్లి యుజ్రాయిల్, ద్రాక్షారం యల్లంకెట్టి శింగిరేళు కేశవరావు ప్రసంగించారు. శింగిరేళు వెంకట్రాపు తొలుత స్వాగతం చెప్పారు.

శ్రీ శ్రేష్ఠి ఊరేగింపు

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 28 — కొణకంచి, బండిపాలెం గ్రామాలలో కాంగ్రెసు కార్యకర్తలు జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి ఎన్నికైన సందర్భంగా మేళతాళాలతో ఆయనను ఊరేగించారు. ఊరేగింపులో శ్రీ శ్రేష్ఠికి చాలామంది కార్యకర్తలు ఇద్దరు వస్త్రాలను సమర్పించారు. కొంతమంది ఉత్సాహంతో రూపాయనోట్లతో తయారు చేసిన హారాలను శ్రీ శ్రేష్ఠికి సమర్పించారు.

బందరులో శ్రీ పెదశింగు లక్ష్మణరావుకు సన్మానం

బందరు, ఫిబ్రవరి 28 — సాధారణ ఎన్నికలలో బందరు నియోజకవరం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందిన శ్రీ పెదశింగు లక్ష్మణరావును స్థానిక పెంట్ మేరీస్ ఆది ఆంధ్ర మదన మోహన విద్యా సంస్థల తరపున శ్రీ బి. వి. రత్నం సన్మానించారు. సభకు శ్రీ విన్నకోట ఉదయ భీమరాజు అధ్యక్షత వహించారు. శ్రీ తమా కోటిరెడ్డి సన్మాన పత్రాన్ని సమర్పించారు. శ్రీ లక్ష్మణరావును అభినందిస్తూ శ్రీయుతులు కొడాలి ఆంజనేయులు, నాయుడు నాగేశ్వరరావు, డాక్టరు తుర్పాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వేమూరి వెంకటరత్నం ప్రసంగించారు.

పట్టణం అభివృద్ధికి శ్రీల కళాశాల, ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు, పెంట్ మేరీస్ విద్యా సంస్థల అభివృద్ధికి తాను కృషి చేయగలనని శ్రీ లక్ష్మణరావు వాగ్దానం చేశారు.

శ్రీ రత్నం ప్రాన్సిస్ వందనార్పించారు.

విజయవాడ: స్థానిక శ్రీ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.వి.ఎల్. నరసింహం అధ్యక్షతన మొన్న అవతార్ మెహర్ బాబా జన్మదినోత్సవం జరిగినది.

కడచిన అయిదు సంవత్సరాలలో అవినీతికి పాల్పడినవారి నెవరినీ శిక్షించకుండా వదలడం జరగదని జనకాంగ్రెస్ నాయకుడు శ్రీ హరేకృష్ణమహతాబ్, స్వతంత్ర నాయకుడు శ్రీ సింగ్‌దేవ్ 26 వ తేదీన భువనేశ్వర్‌లో విశదపరచారు.

బియ్యం దొంగ రవాణా చేస్తున్న లారీ, కారు పట్టివేత

విజయవాడ కృష్ణా బరాజ్ సమీపంలో

విజయవాడ, ఫిబ్రవరి 28 — గుడివాడ నుంచి గుంటూరుకు అనుమతి లేకుండా ఏడు క్వింటాల్స్ బియ్యాన్ని రవాణా చేస్తున్న కారును విజయవాడ స్పెషల్ ఇంటలిజెన్స్ యూనిట్ సి.ఐ.డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావు, ఆయన సిబ్బంది మొన్న పట్టుకున్నారు. కృష్ణా బరాజ్‌కి సమీపంలోగల నీలానగరం చెక్ పోస్టు ప్రాంతంలో ఈ కారును పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు.

అదే రోజున ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావు, ఆయన సిబ్బంది పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నుంచి గుంటూరుకు పర్మిట్ లేకుండా 75 క్వింటాల్స్ బియ్యాన్ని రవాణా చేస్తున్నందుకు ఒక లారీని నీలానగరం సమీపంలో పట్టుకున్నారు. ఈ సందర్భంలో కూడా మరికొందరిని అరెస్టుచేశారు.

ఈ దాడులు విజయవాడ డి. ఎస్. పి, ఎస్. ఐ. యు. సి ఐ డి. శ్రీ పి. వెంకట రమణారెడ్డి పర్యవేక్షణలో జరిచాయి.

బాలభట సంఘం వల్ల విద్యార్థులలో సత్ ప్రవర్తన

అలవడగలదని కాకినాడలో శ్రీ భాస్కరరావు వివరణ

కాకినాడ, ఫిబ్రవరి 28 — తూర్పు గోదావరి జిలా భారత బాలభట సంఘం ఈనెల 25వ తేదీన ముమ్మిడివరంవద్ద జరిపిన కాంపుకు శాసనసభ్యులు శ్రీ దంటు భాస్కరరావు ప్రారంభోత్సవం చేశారు.

ముమ్మిడివరం, జిల్లా పరిషత్తు ప్రధానోపాధ్యాయులు డబ్ల్యూ. రామమూర్తి సభికులను ఆహ్వానించారు. శాసన సభ్యులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ పాళ్ళ వెంకట్రావు బాలభట సంఘం స్వయంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థులలో సత్ప్రవర్తన కలగడానికి బాలభట సంఘం సహాయకారి కాగలదని శ్రీ భాస్కరరావు రాలీలు ప్రారంభిస్తూ పేర్కొన్నారు. ఇటువంటి రాలీలవల్ల పిల్లలు సంఘంలో ఎలామెలగాలో తెలుసుకొనగలరని ఆయన అన్నారు. బాలభట సంఘ ఉద్యమాన్ని గురించి కలెక్టర్ వివరిస్తూ విద్యార్థులు పరిపిగా చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు ప్రసాద్, బుచ్చిరామశర్మ ఈ సందర్భంలో ప్రసంగించారు.

24 పరగణాల జిల్లాలోని బెల్గారియాలోను, పరిసర ప్రాంతాలలోను సభలను, ఆయుధధారణను నిషేధిస్తూ ఫిబ్రవరి 27 వ తేదీన ఉత్తరువు జారీ చేసినట్టు కలకత్తా వార్త.

విపణి వీధి

విజయవాడ, ఫిబ్రవరి 28 —

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	362.00
„ 10 గ్రాములు	3.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్త	410.00
పాతవి	430.00
పాలకొల్లులో కొత్తవి	370.00
పాతవి	390.00
అమలాపురంలో కొత్తవి	350.00
పాతవి	390.00

ధాన్యం

అక్కుళ్ళు	31.11
నెంబర్లు	37.13

బియ్యం

అక్కుళ్ళు	65.32
నెంబర్లు	78.02

అపరాలు

కందులు	94.00
మినుములు	140.00
పెసలు	115.00
శనగలు	150.00
వేరుశనకాయ	152.17
వేరుశనగపప్పు	218.75
వేరుశనగనూనె	459.40

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, ఫిబ్రవరి 28

వేరుశనగ నూనె	453 0
వేరుశనగ పిండి	49 5
వేరుశనగ పప్పు	177.00
ఆముదం నూనె	360.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 — శ్రీ కె. జయప్రకాశ్‌రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి (ఫోన్ : నెం. 43989).

[ధరలు 100 కె. జి. లకు]

వమపు	132.00	143.00
కందులు	107.00	110.00
ఎర్ర కందులు	92.00	96.00
పెసలు	120.00	25.00
మినుములు	145.00	150.00
శనగలు	140.00	145.00
నల్ల ఉలవలు	58.00	59.00
బెల్లం	90.00	110.00
తైదులు	60.00	64.00
మిర్చి	250.00	270.00
చింతపండు	125.00	195.00
చింతపండు కొత్తది	230.00	250.00
ఉల్లిగడ్డలు	32.00	42.00
కుమవులు	114.00	118.00
నువ్వులు [తెల్లవి]	210.00	240.00
ప్రత్తిగింజలు	79.00	80.00
పెద్ద కందిపప్పు	134.00	135.00
చిన్న కందిపప్పు	118.00	120.00
పిరిశనగపప్పు	114.00	115.00
ధనియాలు	190.00	210.00
ఇలాతికాయ	90.00	140.00
ఇలాతి పలుకులు [పెద్దవి]	250.00	253.00
ఇలాతి పలుకులు [చిన్నవి]	179.00	190
ఆముదాలు	150.00	152.00
మినపపప్పు	190.00	—
పెసరపప్పు	163.00	—
మంచినూనె	46.50	47.00

కాకినాడలో నిజాం నవాబు మృతికి సంతాపం

కాకినాడ, ఫిబ్రవరి 28 — నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మృతికి సంతాప సూచకంగా నగరంలో విద్యా సంస్థలు, ప్రభుత్వ అనుమత్రులు మూసివేశారు.

25 వ తేదీ ఉదయం ఇక్కడ గాంధీ నగరంలో మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో కాకినాడ పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ సిద్దా అన్వర్ బేగ్ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. నిజాం నవాబు మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఈ సభలో తీర్మానించారు.

కల్వపూడిలో శివాలయ ప్రతిష్ఠ

భీమవరం, ఫిబ్రవరి 28 — ఇక్కడకు 16 మైళ్ళ దూరంలోవున్న కల్వపూడిలో 26 వ తేదీ ఉదయం శ్రీ జొన్నలగడ్డ రామమూర్తి నిర్మించిన శ్రీ ఉమా భీమేశ్వర స్వామి వారి శివాలయ ప్రతిష్ఠ శాంతి పౌష్టిక హోమాలు, పాంచాహ్నికాలలో జరిగినది. వేలమంది భక్తులు ఉత్సవంలో పాల్గొన్నారు.

ఆగమ శాస్త్రరీత్యా నిర్మించిన ఈ ఆలయానికి సుమారు 20 వేల రూపాయలు ఖర్చు అయినది. అనేకమంది దీన ప్రజలకు ఇక్కడ అన్నదానం జరుగుతున్నది.

ఒరిస్సాలో కాంగ్రెస్‌పై స్వతంత్ర, జన కాంగ్రెస్ నాయకులు విజయం పొందినందుకు సన్మానంగా భువనేశ్వర్ విద్యార్థులు ఏర్పాటుచేసిన సభలో, శ్రీ సింగ్‌దేవ్ ప్రసంగించారు.

భీమవరం నియోజకవర్గ ఓటరు మహాశయులకు, కార్యకర్తలకు

కృతజ్ఞత

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలెక్షనులో మీగందరు సహకరించి మీ పవిత్రమైన ఓట్లను నాకు వేసి నన్ను గెలిపించినందుకు మీ అందరికి నా కృతజ్ఞతాభివందనములు సమర్పించుకొనుచున్నాను వెంటనే స్వయంగా కలుసుకోలేనందున మన్నించగోరుచున్నాను త్వరలో వచ్చి కలుసుకోనైయున్నాను. ఎల్లప్పుడు మీ అందరి సేవచేయుటకు సిద్ధముగా వున్నాననికూడ తెలుపుచున్నాను

ఇట్లు

భూపతిరాజు విజయకుమార్ రాజు

నంద్యాల లోకసభ నియోజకవర్గ ఓటర్లకు

కృతజ్ఞత

నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గము నుండి లోకసభకు కాంగ్రెసు అభ్యర్థిగా నాకు అఖండ విజయమును చేకూర్చిన ఓటరు మహాశయులకు అవిరళ కృషి చేసిన కాంగ్రెసు కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతాభివందనములు సర్పించుచున్నాను

కేంద్రప్రభుత్వ నియమానుసారం బ్రిటనులో జరుగనున్న కామన్‌వెల్తు పార్లమెంటరీ యూనియన్ సమావేశములో పాల్గొనుటకు వెంటనే బయలుదేరవలసి వచ్చినందున పత్రికా ముఖమున కృతజ్ఞత ప్రకటించవలసివచ్చినది భారత దేశమునకు తిరిగి వచ్చిన తరువాత స్వయముగా కలుసుకొన ప్రయత్నించెదను వందనాలతో

పెండెకంటి వెంకటసుబ్బయ్య (M.P.)

చైనాలో సాంస్కృతిక విప్లవం పూర్తిగా వైఫల్యం

ప్రభుత్వపార్టీకార్యాలయాలలోకి రెడ్‌గార్డుల ప్రవేశాన్ని నిషేధిస్తూ చౌఎన్-లై ఉత్తర్వు

టోక్యో, ఫిబ్రవరి 28 —

చైనాలో గత ఎనిమిది మాసాలుగా కొనసాగిన సాంస్కృతిక విప్లవం పూర్తిగా విఫలమైనట్టు పీకింగ్ నుంచి జాపనీస్ విలేకరులు పంపుతున్న వార్తలు తెలియజేస్తున్నవి

గత ఆరు మాసాలుగా దౌత్యరంగంలో చైనా పెక్కు చిక్కులను ఎదుర్కొంటున్నట్టు కూడా తెలుస్తున్నది.

సాంస్కృతిక విప్లవం వల్ల పార్టీలోను, ప్రభుత్వంలోను ఏర్పడిన సమస్యలను ఎదుర్కొనడానికి ప్రధాని చౌఎన్-లై పెక్కు కొత్త చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.

రెడ్‌గార్డులు ప్రభుత్వ, పార్టీ కార్యాలయాలలో ప్రవేశించడాన్ని ప్రధాని చౌఎన్-లై నిషేధించారు. రెడ్‌గార్డుల విషయంలో తాను జారీ చేసిన ఉత్తర్వులు ఖచ్చితంగా అమలు జరిగేటట్టు చూడవలసిందిగా ఆయన ప్రభుత్వోద్యోగులను ఆదేశించారు.

చైనా అగ్రనాయకుల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా రెడ్‌గార్డుల చర్యలను మావోసేటుంగ్ చౌఎన్-లైకూడాఖండించవలసి వచ్చింది.

షాంఘైలో గందరగోళ పరిస్థితి

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 28 — షాంఘైలో మిత్రులెవరో, శత్రులెవరో గుర్తించడంలో ఏర్పడిన చిక్కులవల్ల షాంఘైలో సాంస్కృతిక ఉద్యమకారులు పెక్కు సమస్యలను ఎదుర్కొనవలసివస్తుందని, పీకింగ్ రేడియో నే తెలియజేసింది నగరంలో గందరగోళ పరిస్థితి ఏర్పడినట్టు కూడా ఆ రేడియో పేర్కొన్నది.

తూర్పు యూరోపియన్ దేశాలతో చైనా వాణిజ్యం

చైనాలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిన 17 సంవత్సరాలలోను మొట్టమొదటిసారిగా ఈ ఏడాది తూర్పు కమ్యూనిస్టు రాజ్యాలలోని పెక్కు రాజ్యాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకొనలేక పోయింది.

సోవియెట్ యూనియన్‌లోనే గాకుండా తదితర తూర్పు యూరోపియన్ రాజ్యాలతో కూడా చైనా సంబంధాలు దెబ్బతిన్నవనడానికి ఇది ఒక నిదర్శనమని రాజకీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

లియు షావ్‌చిపై తిరిగి రెడ్‌గార్డుల దాడి

చైనా ప్రెసిడెంట్ లియుషావ్‌చీ, తదితరులపై రెడ్‌గార్డులు తిరిగి దాడి ప్రారంభించినట్టు జాపనీస్ విలేకరులు తెలియజేశారు.

షాంఘైలో వర్గపోరాటం

చైనాలోని పెద్ద నగరమైన షాంఘైలో వర్గ పోరాటాన్ని కొనసాగించవలసిందిగా మావో అనుకూల "షాంఘై మునిసిపల్ రివల్యూషనరీ కమిటీ" తన అనుయాయులకు విజ్ఞప్తిచేసింది.

టిబెట్ ఇప్పటికి మావో అనుయాయుల అధీనంలో వున్నట్టు లాసా రేడియో నేడు తెలియజేసింది. తప్పులను సవరించుకొని ఇప్పటికైనా మావో చర్యలను అంగీకరించవలసిందిగా మావో వ్యతిరేకులకు లాసా రేడియో విజ్ఞప్తి చేసింది.

చైనా నాయుధ దళాలకు చౌఎన్-లై ఆదేశం

పీకింగ్ ఫిబ్రవరి 28 — హోనాన్ రాష్ట్రంలోని వార్తా పత్రికల కార్యాలయాలను, సమాచార కేంద్రాలను వెంటనే స్వాధీనం చేసుకొనవలసిందిగా ప్రధాని చౌఎన్-లై సైన్య మొట్టమొదటిసారిగా ఆదేశాలు జారీ చేశారు.

హోనాయి రాష్ట్రంలో ప్రత్యర్థివర్గాల మధ్య పోరాటాన్ని పరిష్కరించడానికి రాయబారులను పంపవలసిందిగా కూడా చౌఎన్-లై విజ్ఞప్తిచేశారు.

సోవియెట్ రక్షణ ప్రథమ ఉపమంత్రి డాక్టర్ జఖరోవ్

న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 — సోవియెట్ యూనియన్ సైనిక ప్రధానాధికారి రక్షణశాఖ ప్రథమ ఉపమంత్రి మార్షల్ జఖరోవ్ ప్రత్యేక విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన ఇండియాలో తొమ్మిది రోజులపాటు పర్యటిస్తారు.

మార్షల్ జఖరోవ్‌కు పాలం విమానాశ్రయంలో భారత సైనిక సిధానాధికారి జనరల్ పి. పి. కుమారమంగళం, నౌకాదళ ప్రధానాధికారి వైస్-అడ్మిరల్ చక్రవర్తి, వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జన్ సింగ్ స్వాగతం చెప్పారు.

రష్యన్ సైనికాధికారి విమానాశ్రయం నుంచి నేరుగా జమ్మూ-కాశ్మీర్ ఫ్రంట్ వరకు వెళ్ళి అక్కడి 80 మంది జవాన్‌లు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించారు.

మార్షల్ జఖరోవ్ వెంట ఆయన సతీమణి కొందరు సోవియెట్ సాయుధ బలాల ఉన్నతాధికారులు వున్నారు.

సోవియెట్ ప్రతినిధివర్గ రాజధానిలో రెండు రోజులు వుంటుంది. మార్షల్ జఖరోవ్ ఆ సమయంలో ఇక్కడి రక్షణమంత్రిని త్రివిధ బలాధిపతులను కలుసుకుంటారు.

మార్చి రెండవ తేదీ మార్షల్ జఖరోవ్ డెహ్రాడూన్‌లోని భారత సైనిక అకాడమీని సందర్శిస్తారు. తర్వాత పూనాలోని జాతీయ రక్షణ అకాడమీనుకూడా పరిశీలిస్తారు. ఆయన బొంబాయి, ఆగ్రాలనుకూడా సందర్శిస్తారు. ఆయన మార్చి ఆరవతేదీన తిరిగి ఢిల్లీవచ్చి, రెండు రోజుల తర్వాత స్వదేశానికి బయలుదేరి వెడతారు.

ఇప్పటి పార్లమెంటు చివరి సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 — ఇప్పటి పార్లమెంటు చివరి సమావేశం మార్చి 13వ తేదీ నుంచి జరుపడానికి ప్రభుత్వం నేడు నిర్ణయించింది. ఒకవేళ ఈ సమావేశం జరుపవలసిన అవసరం లేదని ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా కోరే పక్షంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః పరిశీలించ లదు.

ఒరిస్సాలోని రాజనగర్ శాసనసభ నియోజక వర్గంలో శాసనసభ డిప్యూటి స్పీకర్ శ్రీ లోకనాథ మిశ్రా కాంగ్రెస్ ను ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ శైలేంద్ర నారాయణ్ భంజ్‌దేవ్ ఓడించారు.